

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :159 శనివారం , సెప్టెంబర్ 27, 2025, పేజీలు -20 వెల :5/-




## భాగ్యనగరంలో భారీ వర్షం

●మూసి పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్..
●ప్రమాదకర స్థాయిలో మూసీ ఉధృతి..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మూసీ పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు అధికారులు. భారీ వర్షాలు కురుస్తుండటంతో జంట జలాశయాలకు భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో 17 గేట్లు ఎత్తారు అధికారులు. 2లో

## జంట జలాశయాలకు భారీ వరద.. అప్రమత్తమైన అధికారులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో నిన్న సాయంత్రం నుంచి వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తోంది. శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతం నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఓ గంట తర్వాత మళ్లీ భారీ వర్షం పడింది. భారీ వర్షాల నేపథ్యంలో జన జీవనం అస్తవ్యస్తం అయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపించాయి. అంతేకాదు.. → 2లో




## బీసీ రిజర్వేషన్ల జీఓ విడుదల

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ 09 విడుదల చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీసీ రిజర్వేషన్ల జీఓను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ 09 విడుదల చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. - మిగతా2లో

## తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి




అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు శివధర్ రెడ్డి.

## పర్యాటక రంగం డెవలప్‌మెంట్‌పై
### తెలంగాణ ప్రభుత్వం ఫోకస్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

పర్యాటక రంగం డెవలప్‌మెంట్ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ జరుగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో రేపు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. - మిగతా2లో

## కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. - మిగతా2లో

## సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారు



### కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారు.. కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్ హైదరాబాద్, సెప్టెంబరు 26 : మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శుక్రవారం) గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇది తగునా..? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు. మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని... మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని - మిగతా2లో




## నా కార్ల విషయంలో తప్పు చేస్తే కేంద్రం చర్యలు తీసుకోవచ్చు

-అరెస్టు భయం తనకు లేదని స్పష్టం
-తనతో రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలని ఛాలెంజ్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇవాళ (శుక్రవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన అరెస్టుపై కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన అరెస్టు కోసం కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాసేలా - మిగతా2లో

## అసెంబ్లీ స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల కీలక భేట



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు సమావేశం అయ్యారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులకు ఇప్పటికే కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు వివరణ ఇచ్చారు. అయితే, ఈ నెల 30వ తేదీ వరకూ కడియం శ్రీహరి గడువు కోరారు. ఈనెల 29 నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ → 2లో

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన ఆర్ ఆర్ ఆర్ భూ నిర్వాసితులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులకు భూమితో భావోద్వేగ సంబంధం ఉంటుందని, ఆ బంధాన్ని గౌరవించాలని ఆయన అన్నారు. పార్టీ, ప్రభుత్వం కంటే ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ పనిచేస్తానని చెప్పారు. - మిగతా2లో

## సిక్కుల మనుగడపై వ్యాఖ్యలు

-రాహుల్‌గాంధీకి హైకోర్టులో చుక్కెదురు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఇండియాలో సిక్కుల మతస్వేచ్ఛపై గతేడాది అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. ఇదే అంశంపై వారణాసిలోని ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు - మిగతా2లో

## ముదిరిన వివాదం.. బరేలిలో ఘర్షణలు, పోలీసుల లాఠీ-చార్జి



12లో

## మహిళల అకౌంట్లలోకి రూ.7,500 కోట్లు.. ముఖ్యమంత్రి మహిళా యోజన షురూ




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్ లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ ప్రారంభించారు. ఈ పథకం కింద ఒక్కో మహిళకు రూ. 10,000 చొప్పును → 2లో

## అలాంటివి మాట్లాడుకోలేదు.. నాటో నిర్లక్ష్యాన్ని తప్పుపట్టిన భారత్..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

సుంకాల ఒత్తిడి ఎక్కువ కావడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోదీ కి ఫోన్ చేశారని, ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహం ఏమిటో వివరించాలని పుతిన్‌ను మోదీ కోరారని నాటో సెక్రటరీ జనరల్ 2లో




## విమానాల దారి మళ్లింపు.. అసలు విషయమిదే

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణతో పాటు హైదరాబాద్ లో కూడా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వానల కారణంగా పలు విమానాలను దారి మళ్లిస్తున్నట్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా - హైదరాబాద్ , ముంబై - హైదరాబాద్ , పూణే నుంచి - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# భాగ్యనగరంలో భారీ వర్షం

-మొదటి పేజీ తరువాయి: భారీ వర్షాలు కురుస్తుండటంతో జంట జలాశయాలకు భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో 17 గేట్లు ఎత్తారు అధికారులు. ఈ సీజన్‌లో తొలిసారిగా 17 గేట్లను ఎత్తారు జలమండలి అధికారులు. ఫలితంగా నగరంలో మూసీ ప్రవాహం ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల నుంచి 13 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తి.. 6వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేస్తున్నారు. అదే సమయంలో ఉస్మాన్ సాగర్ 11 గేట్లు ఎత్తి 8 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. మూసీ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలాఉంటే.. మూసారంబాగ్ బ్రిడ్జి వద్ద వరద ఉధృతి ప్రమాదకర స్థాయిలో ఉంది. బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తోంది. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిప్‌పై రాకపోకలు నిలిపివేశారు అధికారులు. మూసీ వరద ఉధృతి అంతకంతకూ పెరిగిపోతుండటంతో.. ముసారాంబాగ్ పరిసర ప్రాంత ప్రజలను పోలీసులు ఖాళీ చేయిస్తున్నారు. మరోవైపు ఓల్డ్ సిటీలోని మూసీ పరివాహక ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో జియాగూడ, పురానాపూల్, గోల్నా, ముసారాంబాగ్ ప్రాంతాలు నీట మునిగాయి. జియాగూడ 100 ఫిట్ రోడ్, పురాణ ఫుల్, హైకోర్టు మార్గంలో రోడ్డుపైకి వరద వచ్చింది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

# జంట జలాశయాలకు భారీ వరద.. అప్రమత్తమైన అధికారులు..

-మొదటి పేజీతరువాయి: అంతేకాదు.. జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల గేట్లను ఎత్తివేశారు. రెండు జలాశయాలకు సంబంధించి 4 గేట్ల చొప్పున తెరిచారు. మూసీకి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. నేడు, రేపు హైదరాబాద్ నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు. నగరంలో వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ టీమ్స్ హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశించారు. ఇక, తెలంగాణలోని ములుగు, కరీంనగర్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జగిత్యాల, మహబూబాబాద్, నిజామాబాద్, వరంగల్, సిరిసిల్లా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డీ వెల్లడించింది.

# పర్యాటక రంగం డెవలప్‌మెంట్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్

-మొదటి పేజీతరువాయి: ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల - శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

# సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారు.. కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్

-మొదటి పేజీతరువాయి: మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని... మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. రవీంద్ర భారతిలో బతుకమ్మ సంబరాలు.. మరోవైపు... రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను సంస్థ నిర్వాహకులు రూపొందించారు. సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా.. నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు.

# తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి

-మొదటి పేజీతరువాయి: తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డి ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు శివధర్ రెడ్డి. శివధర్ రెడ్డి ప్రస్థానం ఇదే.. తెలంగాణ డీజీపీగా బి. శివధర్ రెడ్డిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు శివధర్ రెడ్డి. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డిది రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామం. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే ఆయన చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేశారు. ఆ తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఏఎస్పీగా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పని చేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలు అందించారు. జిల్లాల ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీ గా మావోయిస్టుల అణిచివేతలో కీలకపాత్ర పోషించారు శివధర్ రెడ్డి. 2014 నుంచి 2016 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. 2016 నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్‌ను ప్లాన్ చేశారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా పని చేశారు. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పుల్లో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో అన్ని వర్గాల ప్రజల్లో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థంగా కాపాడారు శివధర్ రెడ్డి. విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేశారు. పర్సనల్ వింగ్‌లో ఐజీ, అడిషనల్ డీజీగా పని చేశారు. అడిషనల్ డీజీపీ రోడ్ సేఫ్టీ గానూ అనుభవం ఉంది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్లీ శివధర్ రెడ్డిని నియమించింది. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్‌తో సహా అనేక అవార్డులు అందుకున్నారు శివధర్ రెడ్డి.

# బిగ్ బ్రేకింగ్.. బీసీ రిజర్వేషన్ల జీఓ విడుదల

-మొదటి పేజీతరువాయి: రేపు ఉదయం 11 గంటలకు తెలంగాణ ఎన్నికల సంఘం అత్యవసరంగా సమావేశం కానుంది. సీఎస్, డీజీపీ, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఎస్ఈసీ భేటీకానుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించనుంది. రేపు, లేదా ఎల్లుండి ఎన్నికల నిర్వాణపై ఎన్నికల సంఘం అధికారులు మీడియా సమావేశం నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే ఛాన్స్ ఉంది.

# కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం

-మొదటి పేజీతరువాయి: కేంద్రం దగ్గర బిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా– ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# నా కార్ల విషయంలో తప్పు చేస్తే కేంద్రం చర్యలు తీసుకోవచ్చు

-మొదటి పేజీతరువాయి: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తన అరెస్టుపై కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన అరెస్టు కోసం కాంగ్రెస్ నేతలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అరెస్టు చేసుకోండి... అరెస్టు భయం తనకు లేదని స్పష్టం చేశారు మాజీ మంత్రి కేటీఆర్.తన అరెస్టుతో సీఎం రేవంత్‌రెడ్డి కి పైశాచిక ఆనందం తప్పా మరొకటి రాదని కేటీఆర్ మండిపడ్డారు. తాను ఏ తప్పు చేయలేదని... ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. తనతో రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ టెస్ట్‌కు రావాలని ఛాలెంజ్ చేశారు కేటీఆర్. ఏసీబీ కేసు తనపై ఉందని... రేవంత్‌రెడ్డిపైనా ఏసీబీ కేసుందని గుర్తుచేశారు. ఆర్ఎస్(రేవంత్, సంజయ్) బ్రదర్స్‌కు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. ఆర్ఎస్ బ్రదర్స్‌కు తాను ఏ కారులో తిరుగుతున్నానో మాత్రమే కావాలని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి కేటీఆర్. కార్ల విషయంలో తాను తప్పు చేస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత మంచి మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కు ఉందని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌లో మొన్నటి ఎన్నికల్లో గెలిచామని.. నిన్న గెలిచాం.. రేపూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పెద్దలకు హైడ్రా చుట్టం.. పేదలకు భూతమని ధ్వజమెత్తారు. వివేక్, కేవీపీ రామచంద్రరావు, తిరుపతి రెడ్డి ఇళ్లను హైడ్రా ఎందుకు కూల్చదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# అసెంబ్లీ స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల కీలక భేటీ.. ఎందుకంటే..

-మొదటి పేజీతరువాయి: అక్టోబర్ 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లనున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అలర్ట్.. విమానాల దారి మళ్లింపు.. అసలు విషయమిదే..

-మొదటి పేజీతరువాయి: తెలంగాణతో పాటు హైదరాబాద్ లో కూడా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వానల కారణంగా పలు విమానాల ను దారి మళ్లిస్తున్నట్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా – హైదరాబాద్ , ముంబై – హైదరాబాద్ , పూణే నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మూడు ఇండిగో విమానాలను విజయవాడకు దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాల ప్రభావం ఇలాగే ఉంటే.. ఇంకా మరికొన్ని విమానాలను కూడా దారి మళ్లించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే వానల కారణంగా విమాన రాకపోకలకు కూడా ఆలస్యం అవుతోందని చెప్పుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. విమానాల రాకపోకలకు ఆలస్యం, మళ్లింపు విషయాన్ని ప్రయాణికులు గమనించాలని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు సూచించారు. మరోవైపు.. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు రావాల్సిన పలు విమానాలను దారి మళ్లించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించక ల్యాండింగ్ లోపం వచ్చింది. హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు ఏటీసీ అధికారులు నిరాకరించారు. వాతావరణం అనుకూలించకపోవడంతో మూడు విమానాలు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షం కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో విజయవాడ నుంచి కర్నూల్‌కి రావాల్సిన ఇండిగో విమానం రద్దు అయింది.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన ఆర్ ఆర్ ఆర్ భూ నిర్వాసితులు

-మొదటి పేజీతరువాయి: నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులకు భూమితో భావోద్వేగ సంబంధం ఉంటుందని, ఆ బంధాన్ని గౌరవించాలని ఆయన అన్నారు. పార్టీ, ప్రభుత్వం కంటే ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ పనిచేస్తానని చెప్పారు.దఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు వల్ల భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, రహదారి వెళ్లే దక్షిణ భాగంలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చలు జరుపుతున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అధికార పార్టీలో ఉన్నప్పటికీ తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడతానని ఆయన స్పష్టం చేశారు. పదవి కిరీటం కాదని, అది ఒక బాధ్యత అని, ధర్మం, న్యాయం వైపు తాను ఎప్పుడూ ఉంటానని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సగం భాగం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పరిధిలోకి వస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. రహదారి అలైన్‌మెంట్ మార్పు విషయంలో రైతులకు సరైన వివరణ ఇచ్చి, వారిని ఒప్పించి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ తాము ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఆర్ఆర్ఆర్ వెళ్లే నియోజకవర్గాల ఎమ్మెల్యేలంతా కలిసి ముఖ్యమంత్రితో ఈ విషయమై చర్చిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

# సిక్కుల మనుగడపై వ్యాఖ్యలు.. రాహుల్‌గాంధీకి హైకోర్టులో చుక్కెదురు

-మొదటి పేజీతరువాయి: దీంతో ప్రత్యేక కోర్టు విచారణను రాహుల్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. రాహుల్ గాంధీ 2024లో అమెరికాలో పర్యటించినప్పుడు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు ఇది. భారతదేశంలో సిక్కులు స్వేచ్ఛగా తమ విశ్వాసాలను పాటించలేకున్నారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. వాషింగ్టన్ డీసీ శివార్లలోని హెండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో భారతీయ అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. 'సిక్కులు తలపాగాలు ధరించవచ్చా, కడియాలు ధరించవచ్చా, వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా? అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. రాహుల్‌పై ఎఫ్ఐఆర్‌కు ఆదేశించాలని కోరుతూ వారణాసికి చెందిన నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి కోర్టుకు వెళ్లారు. ఈ ప్రసంగం అమెరికాలో చేసినందున ఇది తమ పరిధిలోకి రాదని పేర్కొంటూ ఈ పిటిషన్‌ను 2024 నవంబర్‌లో అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తోసిపుచ్చారు. అయితే కోర్ట్ ఆఫ్ స్పెషల్ జడ్జి (ఎంపీ/ఎమ్మెల్యే) ఈ ఏడాది జూలై 21న మిశ్రా రివిజన్ పిటిషన్‌ను స్వీకరించి, విచారణకు ఏసీజేఎంను ఆదేశించింది. ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యేక కోర్టు చర్య తప్పని, చట్టవిరుద్ధమని, కోర్టు పరిధిలోకి రాదని రాహుల్ తన రివిజన్ పిటిషన్‌లో పేర్కొన్నారు.

# అలాంటివి మాట్లాడుకోలేదు.. నాటో నిర్లక్ష్యాన్ని తప్పుపట్టిన భారత్..

-మొదటి పేజీతరువాయి:దపుతిన్‌ను మోదీ కోరారని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలను భారత్ ఖండించింది. ఇవి పూర్తిగా నిర్లక్ష్యంతో చేసిన నిరాధార వ్యాఖ్యలని పేర్కొంది.'మోదీ, పుతిన్ మధ్య జరిగిన సంభాషణలకు సంబంధించి నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. ఈ వ్యాఖ్యలు ఎంతమాత్రం సరికాదు, పూర్తిగా నిరాధారం. మార్క్ రుటె చెప్పిన విధంగా పుతిన్‌తో మోదీ సంభాషించలేదు. అసలు అలాంటి సంభాషణలే చోటు చేసుకోలేదు' అని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. నాటో కూటమి బాధ్యతాయుతంగా ఉండాలి పబ్లిక్‌లో వ్యాఖ్యలు చేసేటప్పుడు నాటో కూటమి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రణ్‌ధీర్ జైశ్వాల్ సూచించారు. 'ఎంతో పేరున్న నాటో నాయకత్వం బహిరంగ ప్రకటనలు చేసేటప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలని మేము భావిస్తున్నాం. ప్రధానమంత్రి సంభాషణలు, సూచనలు వంటి విషయాల్లో ఊహాగానాలు, తప్పుడు కథనాలు ప్రచారం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. గతంలో చెప్పినట్టుగానే వినియోగదారుల ప్రయోజనాలకు కట్టుబడే భారత్ ఇంధన దిగుమతులు ఉంటాయి. దేశ ప్రయోజనాలు, ఆర్థిక భద్రత పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను భారత్ కొనసాగిస్తూనే ఉంటుంది' అని జైశ్వాల్ వివరించారు. మార్క్ రుటే ఏమన్నారు? నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటే న్యూయార్క్‌లో మీడియాతో మాట్లాడుతూ, ట్రంప్ సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని, దీంతో పుతిన్ మోదీకి ఫోన్ చేశారని చెప్పారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లనున్నారని పుతిన్‌ను మోదీ ఆరాతీశారని తెలిపారు. కాగా, రష్యా నుంచి చమురు దిగుమతిపై భారత్, చైనాలపై బహిరంగ అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. ఇటీవల నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటంపైనా అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాటో చీఫ్ భారత్–రష్యా అగ్రనేతల మధ్య ఫోన్ సంభాషణల గురించి వ్యాఖ్యలు చేయడం ఆసక్తికర పరిణామం.

# మహిళల అకౌంట్లలోకి రూ.7,500 కోట్లు.. ముఖ్యమంత్రి మహిళా యోజన షురూ

-మొదటి పేజీతరువాయి: అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బిహార్ లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ పథకం కింద ఒక్కో మహిళకు రూ.10,000 చొప్పున రూ.7,500 కోట్ల మొత్తాన్ని వాళ్ల ఖాతాలోని నేరుగా బదిలీ చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఇతర మంత్రుల సమక్షంలో వర్చువల్ తరహాలో న్యూఢిల్లీ నుంచి మోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు.ద'నవరాత్రి ఉత్సవాల తరుణంలో బిహార్ మహిళల సంతోషంలో భాగస్వామ్యం అవుతున్నా. లక్షలాది మంది మహిళల ఆశీస్సులే మాకు కొండంత బలం. వారికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా' అని మోదీ వర్చువల్ మీట్‌లో పేర్కొన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి మహిళా యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ పథకంలో ఇంతవరకూ 75 లక్షల మంది మహిళలు చేరారని, వీరందరికీ రూ.10,000 చొప్పున వారివారి అకౌంట్లలో జమ చేశామని చెప్పారు.

# మార్చాలలో శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీ దుర్గా భవాని

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీ దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ శరన్న రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు 5వ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ అవతారంలో దర్శనమిచ్చారు. ఈ పండుగలో దుర్గమ్మకు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులను ఆకర్షిస్తారు. ఐదవ రోజు లక్ష్మి దేవి రూపంలో అమ్మవారిని పూజిస్తారు. ఈ రోజు ధన, సిరిసంపదలకు సంబంధించిన పూజలు నిర్వహించారు,అమ్మవారిని మహాలక్ష్మీ దేవి అలంకారంలో అర్చించుకుంటే ఐశ్వర్యప్రదమని భక్తుల ప్రగాఢ విశ్వాసమని, కనుక శ్రీ మహాలక్ష్మీ దేవి రూపంలో అమ్మవారిని మనసారా కొలుచుకుందామని, సర్వమంగళాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుంది. 'యాదేవి సర్వ భూతేషు లక్ష్మి రూపేణ సంస్థితా' అని స్తుతిస్తూ ఎర్రని పుష్పాలతో శ్రీ మహాలక్ష్మీ దేవిని శ్రీ సూక్తసహితంగా సకల ఉపచారాలు జరిపించి, అర్చించుకుని, పూర్ణాలు,



క్షీరాన్నం, వడపప్పు, పానకం అమ్మవారికి నివేదించుకుందామని, అమ్మవారికి పూజలు చేస్తే భక్తులకు దేనికీ కొదవ ఉండదు. అష్టలక్ష్మీ స్తోత్రం, బెల్లంతో చేసిన పాయసం నైవేద్యంగా సమర్పిస్తారు. ధనం, ధాన్యం, ధైర్యం, విజయం, విద్య, సౌభాగ్యం, సంతానం, గజలక్ష్మీ రూపాల్లో అష్టలక్ష్ములుగా అమ్మవారు మహాలక్ష్మీ అవతారంలో దర్శనమిస్తుంది. ఈ అలంకారాన్ని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో శ్రీ మహాలక్ష్మిని గులాబీరంగు వస్త్రంతో అలంకరిస్తారు. పాలసముద్రం నుంచి ఉద్భవించిన ఒదుకు ప్రతీకగా తెల్లటి కలువలతో పూజిస్తారు.



తెల్లటి కలువపూలు దొరక్కపోతే తెల్లటి పూలు వేటితోనైనా పూజించవచ్చు. అమ్మవారికి క్షీరాన్నం ప్రీతికరం. అందుకే పరమాన్నం చేసి నివేదించాలి. లేదంటే అటుకులు, బెల్లం,కొబ్బరిని కూడా నైవేద్యంగా సమర్పించవచ్చు. ఈరోజు చేసే దానధర్మాలకు రెట్టింపు ఫలితాన్ని అందిస్తుందట మహాలక్ష్మీదేవి. మంగళప్రదమైన మహా లక్ష్మీ. మూడు శక్తుల్లో ఒకటి. డోలాసురుడు అనే రాక్షసుడిని వధించిందన అమ్మవారు శక్తిత్రయంలో మధ్య శక్తి. మహాలక్ష్మీని ఉపాసిస్తే ఆశించిన ఫలితాలు త్వరగా అందుతాయని భక్తుల విశ్వాసమని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# 27న సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయాలి సిపిఎం

సంగారెడ్డి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

ఆర్ ఆర్ ఆర్, సినిమా కోసం రైతుల నుంచి బలవంతంగా భూసేకరణను నిలిపివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ కోరారు. సంగారెడ్డిలో శుక్రవారంజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరిస్తుందని ఆరోపించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 27వ తేదీన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడలేని విధంగా ఆర్ఆర్ఆర్, అనే సినిమా రీతులు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. అమాయకుల భూములలో రోడ్లు వేయడం తప్ప వ్యాపారవేత్తలు గాని రాజకీయ నాయకులు గాని వారి భూములలో రోడ్లు వేయడం వీళ్లకు చేతకాక పోవడం గమనారవమని ఆయన తెలిపారు. ఆర్ ఆర్




ఆర్, అని పేరు పెట్టుకుని పేదవారి రైతుల కడుపును కొడుతున్నారని మరి నిండినటువంటి డబ్బున్నటువంటి ఫామ్ అవుదులు అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములలో నుంచి రోడ్డు వేయడం చేతగాక పేద ప్రజల భూముల నుంచి రోడ్డు వేయడం ముందుకు ఎందుకు వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు చేస్తున్నటువంటి చెడు పనులకు రైతులందరూ వ్యతిరేకమై ఈనెల 27వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏ సమస్యలు ఉన్నా లేకున్నా సిపిఎం పార్టీ ముందుండి జరిపిస్తుందని నాయకులు తెలిపారు ప్రతి విషయం లో ముందడుగు వేసేది ఎర్రజెండా మాత్రమే కానీ ఇతర జెండాలు డబ్బులకు లొంగిపోయి కలిసిపోయి వారి పని వాళ్ళు చేసుకుంటారని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదగిరి. మాట్లాడుతూ కార్మికులను కర్షకులను అందర్నీ మోసం చేస్తున్నటువంటి ప్రభుత్వాలను గద్దెదించేందుకు సిపిఎం జిల్లా పార్టీ ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు. కార్మికుల యొక్క పుట్టగొట్టి కడుపు నింపుకుంటున్నా అటువంటి ప్రభుత్వాలు ఎప్పటికీ ఉండవని ఇలాంటి పరిస్థితులు వస్తే ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిపిఎం పార్టీ ముందంజలో ఉంటుందని తెలిపారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి, చేనేతకు ఉతం ఇచ్చిన నేత కవి, లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్వచ్ఛమైన ప్రజనాయకుడు మన తెలంగాణ గాంధీ కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడు మరి యు తెలంగాణ కోసం తన చివరి క్షణల వరకు తపించి నిలబడ్డ నిజాయతీ నిబద్ధత గల వ్యక్తుల్లో ఒక్కరు.1915 సెప్టెంబర్ 27 వనపర్తి సమీపంలోని వడ్డీపర్తి లో జన్మించారు. తెలంగాణ తొలి.మలిదశ ఉద్యమాల్లో క్రేయాశీలకంగా పనిచేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గాంధేయ పద్ధతిలో రణం చేశారు 1969 లోనే దా ని కోసం నిలబడి కాంగ్రెస్ పార్టీ కి ,మంత్రి పదవికి రాజీనామా చేసి మరణం వరకు ఉద్యమకారు డిగా పనిచేశారు. భారత స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఆ సమయంలో గాంధీజీ, నెహ్రూ, పటేల్ వంటి మహనీయుల ఆలోచనలతో ప్రభావితం అయ్యారు. నిజమైన గాంధేయవాది. సాదాసీదా



జీవన శైలి, నిరడంబరత ఆయన ప్రత్యేకత స్వాతంత్ర్యం తరువాత కాంగ్రెస్ లో చేరి ప్రజాసేవ కొనసాగారు. ఎమ్మెల్లె గా,మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.ఆయన చేసిన ప్రధా న సేవల్లో చెరువుల అభివృద్ధి కూలీల సంక్షేమం, చేనేత అభి వృద్ధి, వెనుక బడి న వర్గాల అభ్యున్నతి ప్రస్తావ నీయమైనది. కొండ లక్ష్మణ్ బాపూజీ 2012 సెప్టెంబర్ 21 మరణించారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఆయన స్ఫూర్తిని యావత్తు తెలంగాణ కొనియాడింది. కొండ లక్ష్మణ్ బాపూజి జీవితం ఒకస్ఫూర్తి,ఆయన చూపిన దారినీతిని జాయితీలు గాంధేయతత్వం, తెలంగాణ ప్రజల పట్ల అంకిత భావం ప్రతి పౌరుడికి ఆదర్శం. తెలంగాణ చరిత్రలో ఆయన పేరుశాశ్వతం. బాపూజీ స్వచ్ఛమైన రాజ కీయాలకు ప్రతిరూపం. ఆయనకు పదవులు,సంపదలు ఆశలు లేవు. కేవలం తెలంగాణ ప్రజల హక్కులు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారు. ఆయనను తెలంగాణ గాంధీ అని గౌరంగా పిలిచారు. మన రాష్ట్రంలో ఉన్నన్న బి.సి లకు రాజ్యాధికారం ప్రాప్తించి నప్పుడే ఆయనకు నిజమైన నివాళి ఆ దిశగా అందరం అడుగులు వెయ్యాలి. భారత రత్న కోసం యావత్తు తెలంగాణ సమాజం రాజకీయలకు అతీతంగా కేంద్రం పై ఒత్తిడి తేవాలి.

# తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం

**– జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ



పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. అలాగే అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, రాములు , ఏ ఓ శశి కళ, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐలు కిరణ్ కుమార్ ,వేణు, సైదులు, ఎస్సైలు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# వీరవనిత చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయం : కార్పొరేటర్ కొడిచెర్ల

కూకట్‌పల్లి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

వీరమహిళ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మూసాపేట్ లోని ఈదమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ, భూమి కోసం, హక్కుల కోసం, దళితులు, పేదల అభ్యున్నతి కోసం ఆమె లౌకిక ధ్వజంగా నిలిచారని సేవలను కొనియాడారు. చాకలి ఐలమ్మ తెలంగాణ భూస్వామ్య వ్యవస్థను ఎదుర్కొంటూ జరిగిన తొలి భూ పోరాటంలో స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని ప్రదర్శించారన్నారు. నిజాం, నిరంకుశ పాలనలో విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు, దమనకాండను ఎదుర్కొన్న ధైర్యం ఈ తరం తెలుసుకోవాల్సిన చరిత్ర అని తెలిపారు. ఐలమ్మ త్యాగాలను ప్రజలందరూ గుర్తుంచుకొని ఆమె పోరాటం నుండి స్ఫూర్తి పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం ప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధన ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక



వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామచంద్రపురంలో ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ డా.చిన్న మైల్ అంజిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నిప్పుకణికే మన చాకలి ఐలమ్మ. ఆమె ధైర్యం, సాహసం, చైతన్యం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఐలమ్మ పోరాట స్ఫూర్తినే పునికి పుచ్చుకుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించు కున్నాం అన్నారు. రజాకర్లకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి, బీజేపీ నాయకులు ఇర్ల రాజు, రజక సంఘం నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ...




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన నిప్పు కనిక మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, సందర్భంగా గ్రామ కార్యదర్శి బండపల్లి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాటం మరువలేనిదని గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్,రజక సంఘం సభ్యులు తాంద్ర తిరుపతి, మార్చాల ఆంజనేయులు,మార్చాల శ్రీనివాసులు మోటపురం స్కైలాబ్, ఆంజనేయులు, యాదగిరి, శ్రీను, ఆంజనేయులు, అంజి, మోటాపురం సాయిరాం, పవన్ ,సాయి, చరణ్ తదితరులు గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు

**– బిజెపి పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో**



పెద్ద గూడూరు/ గంగారం సెప్టెంబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమాలు, మండలంలోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఘనంగా నివాళులు అర్పించారు. తథానంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, రజాకారాలను ఎదిరించిన వీర వనితకు ఘనంగా నివాళి అర్పించడం నా పూర్వ జన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్, మేరెడ్డి సురేందర్, పడాల నాగరాజు, చెల్పూరి శ్రీశైలం, రమేష్, మేరుగు మల్లయ్య గౌడ్, సంపత్, చెలుపూరి రాజు, తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి.

**– జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

## గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

- ములకలపల్లి( పీహెచ్సీసి)లో ఖాళీ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- ఏ ఐ వై ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి

ములకలపల్లి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక



ములకలపల్లి మండల కేంద్రంలో సీజనల్ వ్యాధులు అరికట్టాలని తక్షణమే అన్ని గ్రామ పంచాయతీల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర వర్షాల వల్ల గ్రామాల్లో విష జ్వరాలు మలేరియా టైఫాడ్ డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలం అయ్యాయని ఈ వ్యాధుల మూలాన గ్రామాల్లో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే వేలాది రూపాయలు ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అన్నారు. అందువలన గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని ఉంచాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి అనుముల సాయి పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాళులు





హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

పోరాటయోధురాలి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం శాయంపేట తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి పార్లమెంట్ సభ్యులు మంత్రి కడియం కావ్య, నగర మేయర్ మంత్రి గుండు సుధారాణి తో కలిసి స్థానికం గా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి చాకలి ఐలమ్మపోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూదో పిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి కలెక్టర్ మంత్రి స్నేహ శబరీష్,మేయర్ మంత్రి చాహత్ బాజ్ పాయ్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వ ర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు సురేందర్, కుమార్ యాదవ్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఐలమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి కాజీపేట రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేసిన పోలీసులు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 26

కాజీపేట ఎస్ఐ లవన్ కుమార్ మాట్లాడుతూ నేరాలు నియంత్రణ పాత నేరస్తుల గుర్తింపు కోసం కాజీపేట్ రైల్వే స్టేషన్ లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు అర్ధరాత్రి వేళల్లో అనుమానస్పదంగా కనిపించే వ్యక్తులను మొబైల్ డివైస్ సహాయంతో పరిశీలిస్తున్నట్లు కాజీపేట ఎస్ఐ లవణ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం

- పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

తెలంగాణ ప్రజల పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మున్సిపల్ అధికార యంత్రాంగం పక్కా ఏర్పాట్లు చేయాలనీ, జగిత్యాల పట్టణ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండగ కోసం చెరువు లు,కుంటలు ఎంట్రన్స్ లో లైట్స్ ను, మహిళలు బతుకమ్మ ఆడే ప్రతి చోట డే లైట్స్ బిగించాలని, గుంతలు ఉన్న చోట మట్టితో చదును చేయాలని చెరువుల వద్ద గజ



ఈతగాళ్లను ఉంచాలని,రక్షణ చర్యలు తీసుకోవాలని ,బతుకమ్మ పండగ ఏర్పాట్ల కోసం ఏమైనా అవసరాలు ఉంటే త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని అన్నారు.బతుకమ్మ ముగింపు వేడుకలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా పాల్గొంటారని పండగ ఏర్పాట్లలో అలసత్వం వహించవద్దని అన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలను వివేకానంద మైదానంలో ఘనంగా నిర్వహించి మహిళలు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయనున్నారనీ ఏర్పాట్లను పరిశీలించాలని కమిషనర్ కు సూచించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమం లో కమిషనర్ స్పందన, ఎ ఒ శ్రీనివాస్, రజిత, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీటి బావి సమీపంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎస్సి ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకృశ త్వాన్ని ఎదిరించి పోరాడిన వీర మహిళ చాకలి ఐలమ్మ. ఆనాడు నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరి పై దాడులు చేసే అటువంటి వారు. భూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది



ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైన ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతో చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు అయ్యేది కాదు. అటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయాలి అనే నినాదంతో భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని చెప్పక తప్పదు. అటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ ఈరోజు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చింది.హిందూ సమాజంలో రజకుల పాత్ర గొప్పది ఏ శుభకార్యం అయిన రజక సోదరి సోదరుల పాత్ర ప్రాధాన్యం ఉంటుంది.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం అర్షిస్తున్న రజక సోదరుల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వ పథకాల అమలులో రజక సోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక కుల సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు వివిధ హెూదా లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# పేరుకే ప్రకటించిన లాభాల వాటా

- పట్టించుకోని గుర్తింపు సంఘం - ప్రాతినిధ్య సంఘాలు
- అయోమయంలో సింగరేణి నల్ల సూర్యులు
- సింగరేణి లాభాల వాటాలో అండర్ గ్రౌండ్, సర్ఫేస్ విధి విధానాలు ఎంత అనే ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టత ఇవ్వని యాజమాన్యం కార్మికుల్లో ఆందోళన రేపుతోంది.

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

రక్తాన్ని చెమటగా మార్చి లాభాలు తెచ్చిపెట్టే కార్మికుల నోట్లో మట్టికొడుతున్నారని కార్మికులు మండిపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సర లాభాలపై 34% వాటా రూ.819 కోట్లు కార్మికులకు చెల్లిస్తున్నట్లు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సోమవారం ప్రకటించారు. సంస్థ రూ.6394 కోట్ల లాభాలు ఆర్జించగా, అభివృద్ధి కోసం రూ.4034 కోట్లు పక్కన పెట్టిన అనంతరం



నికర లాభం రూ.2360 కోట్లు మిగిలినట్లు తెలిపారు. దీనిలో 34% వాటా రూ.819 కోట్లు కార్మికులకు కేటాయించినట్లు స్పష్టం చేశారు. పర్మనెంట్ కార్మికులకు: రూ.802.5 కోట్లు (సగటున ఒక్కొక్కరికి రూ.1,95,000) కాంట్రాక్ట్ కార్మికులకు: రూ.6.30 కోట్లు (సగటున ఒక్కొక్కరికి రూ.5,500) అయితే లాభాల వాటా ప్రకటించి నాలుగు రోజులు గడిచినా,తుది విధివిధానాలు ప్రకటించడంలో యాజ మాన్యం జాప్యం చేస్తోంది. పండుగలు దగ్గరపడు తుండగా ఈ ఆలస్యం కార్మికుల్లో అయోమయం కలిగిస్తోంది.కార్మికుల భద్రతను పక్కన పెట్టి, లాభాల ఆర్జనే లక్ష్యంగా పని భారం మోపుతున్నారని వారు విమర్శిస్తున్నారు. బొగ్గుబావు ల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా, సింగరేణి యాజమాన్యం ఉత్పత్తిపైనే దృష్టి పెట్టి, సురక్షిత చర్యలను నిర్లక్ష్యం చేస్తోందని నల్ల సూర్యులు ఆరోపిస్తున్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తి దాయకం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకు రాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో



ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీ యుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని,



మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన వీర ధీర వనిత చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ బిజెపి ఆధ్వర్యంలో అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. బిజెపి అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ, స్థానిక రజక సంఘం మండల పట్టణ నేతలతో కలిసి చిట్యాల ఐలమ్మ విగ్రహనికి పూల మాల వేసి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేయజేస్తూ, జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా



నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, లంక శంకర్, ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, పల్లె తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, కార్యదర్శి వేముల శ్రీనివాస్, తాత సదానందం, పంతంగి శ్రీకాంత్, చిట్టవేణి సదయ్య, పోచంపల్లి ఈశ్వర్, బీజేవైఎం అధ్యక్షులు శ్రీగిరి సుధాకర్, కోయాల్కర్ నాగరాజు, సలిగంటి



కొమురయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్

**- ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన దావ వసంత.**

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు.ఆమె జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం రచరిక విముక్తి కోసం పెత్తందారులపై పోరాటం చేసిన ధీర వనిత ఐలమ్మ.ఆమె పోరాట పటిమ సాయుధా రైతాంగా పోరాటం కు బాటలు వేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కు మార్గ దర్శనం అయ్యింది.రాష్ట్ర ఏర్పాటు కల కేసీఆర్ గారి నాయకత్వం లో సాకరం అయ్యింది. కేసీఆర్ సైతం కులావృత్తుల ప్రోత్సాహం కు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారు. రజకుల కు దోబి ఘాట్ ల నిర్మాణం, 200 యూనిట్ల కరెంట్, నాణ్యమైన విద్యకు గురుకులాలు ఏర్పాటు చేశారు. బీసి బంధు పథకాన్ని ప్రవేశ పెట్టారు. కామారెడ్డి



డిక్లరేషన్ పేరుతొ కాంగ్రెస్ పార్టీ బుటకపు హామీలు ఇచ్చి బిసిలను మోసం చేసింది. బిసిలు హక్కులు పొందాలంటే రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చి బిసిలకు న్యాయం చెయ్యాలి. పార్లమెంట్లో ఎంపిలుగా ఉన్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఎందుకు బిసి బిల్లుకై మాట్లాడ్డం లేదు. తెలంగాణ ప్రభుత్వ పెద్దలు వెళ్లి ఢిల్లీలో ధర్నా చేస్తే, కనీసం ధర్నా వద్దకు కూడ రాహుల్ గాంధీ సంఘీభావం తెలపకపోవదం విచారకరం.కాంగ్రెస్ పార్టీకి బిసిలా ఓట్లు కావాలి తప్ప,బిసి ల సంక్షేమం, అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వంకు సోయి లేదు. మహనీయుల త్యాగాలను ప్రజలకు తెలిపేందుకు కేసీఆర్ మహనీయుల జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించారు. తెలంగాణ కు కేసీఆర్ శ్రీరామ రక్ష.ఐలమ్మ ఆశయ సాధనలో మనం భాగస్వాములం కావాలి.బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో బిసి సమాజం బుద్ధి చెప్పాలి.200 యూనిట్ల కరెంట్, బీసి బంధు, బిసి వర్గాలకు జ్యోతిరావు పూలె వసతి గృహాలు స్థాపించి వెనుకబడిన కులాల విద్యను అందించేందుకు కేసీఆర్ కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, ఉపసర్పంచ్ పద్మ, మోరపెల్లి రజక సంఘం అధ్యక్షుడు లింగన్న, సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ మేళా

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

బోర్డు ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రెనింగ్ సదర్న్ రీజన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పటేల్‌గూడలోని ఎల్లంకి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బోర్డు ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రెనింగ్ సదర్న్ రీజన్ ఆధ్వర్యంలో, కళాశాల సమన్వయంతో భారీ స్థాయిలో ఉద్యోగ మేళా శనివారం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ హైదరాబాద్ రెక్టర్ విజయ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర సాంకేతిక విద్యా బోర్డు కార్యదర్శి పుల్లయ్య, ఎల్లంకి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు చైర్మన్ సదాశివ రెడ్డి, సెక్రటరీ దయాకర్ రెడ్డి, ఎల్లంకి విద్యాసంస్థల డైరెక్టర్ సాంబశివరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సాయికిరణ్ రెడ్డి, ప్రిన్సిపల్ జాన్ పాల్





పాల్గొన్నారు. ఉద్యోగ మేళాలో దాదాపు 50 పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనగా, సుమారు 2000 మంది అభ్యర్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆశావహులకు ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం జరిగింది. చైర్మన్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం విద్యారంగంలో మన వైపు చూస్తోంది. ముఖ్యమంత్రి వద్ద విద్యాశాఖ ఉండడం మన అదృష్టం. విద్యా- పరిశ్రమల మధ్య వంతెనలా ఈ మేళాలు పని చేస్తాయి. మంచి విద్య, మంచి జ్ఞానం ఉంటే ప్రపంచమే మన వైపు చూస్తుంది. ఉద్యోగాలు రావట్లేదని బాధపడకుండా కృషి చేస్తే అవకాశాలు తప్పక దొరుకుతాయి. 21వ శతాబ్దం ఎవరిది అంటే అది భారతదేశదే. మానవ వనరులలో భారత్ విశ్వానికి మార్గనిర్దేశం చేసే స్థాయిలో ఉంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్య ఎంతో కీలకమై, ఉపయోగకరమైందిగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సదాశివ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి మేళాలు తరచూ జరగాలి. ప్రభుత్వం సహకారం లభిస్తే మరింత విస్తృత స్థాయిలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ పరిశ్రమల హెచ్‌ఆర్లు పాల్గొన్నారు

# గీతంలో ఘనంగా ప్రారంభమైన ప్రిన్సిపాల్స్ కొలోక్వియం

**- పీఎస్‌పీఏ సహకారంతో నిర్వహణ -**
**దేశవ్యాప్తంగా పాల్గొన్న 150 మంది ప్రధానోపాధ్యాయులు**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు ప్రిన్సిపాల్స్ కొలోక్వియం-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్‌పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో దేశ వ్యాప్తంగా సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ తరలివచ్చారు. 'ఉన్నత విద్యను తిరిగి ఊహించుకోవడం: నాయకత్వం -విధానం-ఆచరణ' ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సులో బలమైన విద్యా పర్యావరణం కోసం పాఠశాలలు, ఉన్నత విద్య, పరిశ్రమల అనుసంధానంపై చర్చలు జరగనున్నాయి. తొలుత పీఎస్‌పీఏ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ స్వాగత ప్రసంగం చేశారు. గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ రెండు రోజుల కార్యక్రమ వివరాలు తెలియజేశారు. రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద ముఖ్య అతిథిగా హాజరై వేగంగా మారుతున్న






ప్రపంచంలో నీతి, విలువలతో నడిచే నాయకత్వం అనే అంశం పై ఉపన్యసించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు 2047కి అభివృద్ధి చెందిన భారత్: పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల సమన్వయం అంశం పై ప్రసంగించారు. ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ సయ్యద్ ఇ. హస్నైన్ తదుపరి తరం శాస్త్రవేత్తలను పెంపొందించడం పై తన ఆలోచనలు వ్యక్తం చేశారు. లోక్ సత్తా వ్యవస్థాపకుడు డా. జయప్రకాష్ నారాయణ్ బలమైన పునాదులను నిర్మించడం: పాఠశాలలు-విశ్వవిద్యాలయాలు- పరిశ్రమల భవిష్యత్తు పై చర్చించారు. ఏపీ ప్రభుత్వ సలహాదారు, ఎన్ఎస్ఏబీ సభ్యుడు డా. జి. సతీష్ రెడ్డి జాతీయ అభివృద్ధి కోసం సైన్స్, టెక్నాలజీ వినియోగంపై ఉపన్యసించారు. డా. అనురాధరావు సీఈఓ, పాన్ ఫిష్ సొల్యూషన్స్ డిజిటల్ భవిష్యత్తు కోసం విద్యా నాయకులను శక్తివంతం చేయడంపై మాట్లాడగా, గ్రీస్ విద్యావేత్త డా. రాయినా లాంపో స్టెమ్ విద్యలో సాంకేతికత, ఆవిష్కరణలుపై తన అభిప్రాయాలను వెల్లడించారు. జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన ఈ సదస్సులో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి తన అనుభవాలను పంచుకున్నారు. విద్యా ఆడిటర్ డా. సవిత లక్ష్మణ్ సమన్వయం చేసిన చర్చలో పాఠశాల నుంచి స్థిరమైన ఉపాధి వరకు ప్రయాణంలో అవరోధాలుపై చర్చ జరిగింది. మొదటి రోజు కార్యక్రమం ఆహ్లాదకరమైన సంగీతం, కథనాలు, సంభాషణలతో ముగిసింది.

# దొరల గుండెల్లో బడబాగ్ని రగిలించిన వీర వనిత చాకలి ఐలమ్మ

**- 130వ జయంతికి ఘనమైన నివాళి**

నేరేడుచర్ల సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

పేద ప్రజల అభ్యున్నత కొరకు పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, బీసీ సంఘం మండల నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీను,అవి రెండ్ల నాగేందర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయులు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలను అత్యంత దయనీయంగా చూస్తున్న ఆ రోజుల్లో భూస్వామి వేలాది ఎకరాలు పేద ప్రజల భూములు ఆక్రమించిన విసునూరు రామచంద్రారెడ్డికి



వ్యతిరేకంగా పేద ప్రజలను కూడగట్టి భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా మహోత్తర పోరాటం సాగించి చరిత్రలో నిలచిపోయిన చాకలి ఐలమ్మ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆమె అడుగుజాడల్లో నేటి పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా రైతాంగ వ్యవసాయ కార్మికుల యువజన వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల అప్రమత్తగా ఉండాలని తెలంగాణ అంటేనే చైతన్యమని అలాంటి చైతన్యం కలిగిన మౌనంగా ఉండడం సరికాదని చైతన్య వంతమైన యువత ఉద్యమాల బాట పట్టాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొమరాజు వెంకట్, ఖమ్మంపాటి శోభ, బీసీ సంఘం నాయకులు బత్తిని శ్రీనివాస్, పేరుకే భరత్, ఉపేందర్, అజయ్, దుర్గయ్య, వెంకటయ్య, రమేష్ మల్లయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నార్లపూర్ గ్రామంలో లోపించిన పారిశుధ్యం చోద్యం చూస్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శి

వాంకిడి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):

వాంకిడి మండలంలోని నార్లపూర్ గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. రోడ్లపై మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. చెత్త తొలగించకపోవడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోంది. వృద్ధులు, పిల్లలు రాకపోకలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడం గ్రామస్థులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడికి డీసీసీ అధ్యక్షుల నివాళి

వాంకిడి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని శివాలయం కాలనిలో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డా. ధన్వాల్కర్ సుధాకర్ గురువారం సాయంత్రం తన నివాసంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కొమురం భీమ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు శుక్రవారం ఉదయం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, ఆత్మ శాంతి కలగాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలం లో కాంగ్రెస్ పార్టీ గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను పార్టీ ఎప్పుడు మరచి పోదని , కుంటుందని ఆయన అన్నారు.అనంతరం అంతిమ క్రియల్లో పాల్గొన్నారు.ఆయనతో పాటు మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు మండోకర్ అనిల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటాన్చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

గడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సముచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంట

**- కందుల వారి గూడెం దిర్శించెర్ల మధ్యలో ఎన్ఎస్పి కాలువ పైన రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంట**

నేరేడుచర్ల సెప్టెంబర్ 25 తెలంగాణ పత్రిక.



దిర్శించర్ల కందులవారి గూడెం మధ్యలో ఉన్న ఎన్ఎస్పి కాలువ రోడ్డుపై కోటయ్య గూడెం కాలువ పోయే రోడ్డుపై గుంట పడి నెల రోజులకు పైగా అవుతుంది. అది చిన్న చిన్నగా పెద్దగుంటగా పడిపోయింది. ఆ గుంట మూల మలుపు లో ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించగలరని కోరడమైనది.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.



కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ130వ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు, సిపిఐ మండల కార్యదర్శి ఏ. విటల్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర నారి చాకలి ఐలమ్మ ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా వెట్టి చాకిరిని నిర్మూ లించాలని భూమికోసం, భుక్తి కోసం, ఉద్యమాలు నిర్వహించిందని వారు తెలిపారు. చాకలి ఐలమ్మ కౌలుకు భూమిని తీసుకొని కష్టపడి పండించిన ధాన్యాన్ని భూస్వాములు అక్రమంగా లాక్కొని చిత్రహింసలకు గురి చేశారని వారు తెలిపారు.ఆమె భూస్వాముల ఆగడాలను ఎదిరించి సాయిధ పోరాటం నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్ల గంగాధర్, బుడాల రాములు,, నీలి శంకర్, రాజు, వీరేశం, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## పోతంశెట్టిపల్లిలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



కొల్చారం, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక కొల్చారం):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో శ్రీ వన వన దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం నాలుగవ రోజు లో భాగంగా లలిత త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారు ఉత్సవాల్లో భాగంగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందినటువంటి దాది యాదయ్య శాంత పుణ్య దంపతులు వనదుర్గ దేవి అమ్మవారికి మంగళ హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారు శక్తి స్వరూపినిగా, సర్వ మంగళ కరాతరంగా భక్తులు ఆరాధనీయులుగా భావించబడుతూ, ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో గ్రామ ప్రజలంతా ఘనంగా ఆరాధించబడుతున్నారని వారు తెలిపారు. వనదుర్గ దేవి దయతో గ్రామ ప్రజలు, పాడిపంటలు, పశువులు, చల్లగా వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దాది యాదయ్య శాంత అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా మాత కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గాజుల లక్ష్మి- రాయమల్లు మాట్లాడుతూ, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఐలమ్మ తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మాజీ సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు మాజీ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అజయ్,రజక సంఘం అధ్యక్షులు నిట్టూరి రాజేశం, మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్,రజక సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపురం నుండి అలింగపురం లింకు రోడ్డు శంకుస్థాపన

పాలకీడు తెలంగాణ పత్రిక సెప్టెంబర్ (26)



రాఘవపురం నుండి అలింగపురం వరకు లింకు రోడ్డు కోటి రూపాయలతో శంకుస్థాపన చేసిన భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లై ఆఫీసర్ కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి. మరియు నల్గొండ ఎమ్మెల్సీ శంకర్ నాయక్. మాజీ ఎంపీపీ భూక్య గోపాల్. మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్. మార్కెట్ చైర్మన్ నరసింహా రావు. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించిన కాంగ్రెస్ నేత డాక్టర్ సత్యంశ్రీరంగం

కూకట్‌పల్లి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)



దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అల్లాపూర్ డివిజన్ పరిధి రామారావునగర్, న్యూ రామారావు నగర్, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా యాదవ్, గిరిధర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీ నవదుర్గ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటైన పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మ వారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం శుక్రవారం దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని సత్యంశ్రీరంగం చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మొయి నుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మస్తాన్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, శర్మ, సత్యం, స్థానిక నాయకులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పోలీస్ అధికారులు సిబ్బంది పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మని స్మరించుకోవడం జరిగింది. చాకలి




ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత. ఆమె ధైర్య సాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం అని, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట రమణ, ఏఓ శశికళ, ఆర్.ఐలు కిరణ్ కుమార్ ,వేణు, సైదులు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

- ఇచ్చిన మాట ప్రకారం బోథ్ ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేయించాం
- చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్ సి-సెప్టెంబర్ 26:-

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయి చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రంలో గతంలో తాను మాట ఇచ్చిన ప్రకారంగా ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20



లక్షలు మంజూరు చేశామని వెంటనే పనులు కూడా మొదలు పెట్టుకోవచ్చని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ గారని అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,



మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, ఎలుక రాజు, సుభాష్, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ప్రశాంత్, ప్రవీణ్, బాపురెడ్డి, రూప్చంద్, రఫీ, శేమిందర్ తదితరులు ఉన్నారు

# కొత్తపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలను ధరించి రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సంబరాలను జరుపుకున్నారు. డీజే ఆటపాటలతో డ్యాన్స్‌లు వేస్తూ కోలాటాలతో నృత్యాలు చేసి గ్రామస్తులకు సంతోషపరిచారు. అనంతరం బతుకమ్మలను చెరువు వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాన్ని గ్రామస్తులకు పంచిపెట్టారు. బతుకమ్మలను చెరువు



లో నిమజ్జనం చేశారు. ఈ సద్దుల బతుకమ్మ సంబరాలలో గ్రామ పెద్దలు ఏఎంసి మాజీ డైరక్టర్



కోటగిరి సుదర్శన్ గ్రామ యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిక్ నగర్ బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా దుర్గమ్మ నవరాత్రి వేడుకలు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం, సిద్దిక్ నగర్ గ్రామం ప్రతి సంవత్సరం నిర్వహించే దుర్గమ్మ నవరాత్రి వేడుకలు ఈసారి మరింత భక్తిశ్రద్ధలతో, అద్భుతమైన వైభవంతో జరుగుతున్నాయి. గ్రామంలోని బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు సిద్దిక్ నగర్ గ్రామాన్నంతా పండుగ వాతావరణంలో ముంచెత్తుతున్నాయి. ఉత్సవాల ప్రత్యేకత అమ్మవారి అలంకరణలు – ప్రతి రోజూ దుర్గమ్మను విభిన్న రూపాలలో అలంకరించి భక్తులకు దర్శనార్థం ఉంచుతున్నారు. పుష్పాలు, దీపాలు, రంగవల్లులు గ్రామానికి ప్రత్యేక శోభనివ్వగా, వెలుగుల కాంతులతో ఆలయం ప్రకాశిస్తోంది. భక్తి కార్యక్రమాలు – ప్రతిరోజూ సాయంత్రం హారతులు, మంగళహారతులు, వేదపారాయణాలు, శ్లోకపఠనాలు నిర్వహిస్తూ భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు – యువత ఆధ్వర్యంలో సాంప్రదాయ నృత్యాలు, భజనలు, బతుకమ్మ పాటలు ప్రత్యేక ఆకర్షణగా



నిలుస్తున్నాయి. భక్తుల ఉత్సాహం గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. మహిళలు, పిల్లలు, యువత అందరూ ఉత్సాహంగా పాల్గొని నవరాత్రి వేడుకలను మరింత జిలుగులు పండిస్తున్నారు. బతుకమ్మ వేడుకల సందడి సాయంత్రం వేళ బతుకమ్మ ఆటలు, పాటలు దుర్గమ్మ వేదిక దగ్గర ప్రత్యేక ఆకర్షణగా మారాయి. చిన్నారులు కేరింతలతో, మహిళలు ఆడపాడుతూ వాతావరణాన్ని మరింత ఉత్సాహ భరితంగా తీర్చిదిద్దుతున్నారు. నిర్వాహకుల కృషి



బజరంగ్ దళ్ యూత్ సభ్యులు సమన్వయంతో పండుగను నిర్వహిస్తూ, విద్యుత్ దీపాల శోభ, శుభ్రత, పూజా సామగ్రి అన్నింటినీ శ్రద్ధగా ఏర్పాటు చేశారు. ఈ వేడుకలు సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. భక్తి – ఐక్యతకు ప్రతీక నవరాత్రులు కేవలం పూజలు మాత్రమే కాదు, గ్రామ ప్రజలందరినీ కలిపే ఆధ్యాత్మిక వేదికగా నిలుస్తున్నాయి. పెద్దలు, చిన్నలు, మహిళలు, యువత అందరూ కలసి చేసే ఈ వేడుకలు గ్రామ ఐక్యతను ప్రతిబింబిస్తున్నాయి.

## రైల్వే కాలనీలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు ఐదో రోజు ఘనంగా అట్ల బతుకమ్మ వేడుక

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం మహానగరంలోని ఖైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్ నెంబర్,3,4లో బతకమ్మ సంబరాలు వేడుక వైభవ్వేత్తంగా అంబరాన్ని అంటే విధంగా ఆడపడుచులు వేడుకలు జరుపుకున్నారు. గురువారం ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలలో భాగంగా ఆడపడుచులు అందమైన వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి తమ భక్తిని చాటుకొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపడుచులు రైల్వే కాలనీలోని మహిళా మణులు అందరూ పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరం వేడుక వద్దకు చేరుకొని కోలాటం నృత్యాలతో ఆటపాటలతో ప్రత్యేకమైన డాన్సులు వేస్తూ ఆడపడుచులు వేస్తున్నటువంటి ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మహిళా మణులుప్రత్యేకంగా ముసాబై వివిధ రకాల పూలను సమీకరించి ప్రత్యేకమైనటువంటి బతుకమ్మను అలంకరించి ప్రతి ఒక్కరు కూడా ప్రకృతిని ప్రసాదించే పువ్వుల నుంచి బతకమ్మను పేర్చి తమ ప్రత్యేకతను చాటుకొని వేడుకలు



వద్దకు బతుకమ్మను తీసుకొని వైభవంగా మహిళా మణులు వచ్చారు. ఈ సందర్భంగా బతుకమ్మపై ఆడపడుచులు పాడుతూ ఆడుతూ చేస్తున్నటువంటి సంబరాలుఎంతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రైల్వే కాలనీలోని ప్రముఖ కమిటీ సభ్యులు కాలనీవాసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా బతకమును అలంకరించిన వారిలో మొదటి బహుమతి రెండో బహుమతి తృతీయ బహుమతులను ఇచ్చే విధంగా కమిటీ వారు నిర్ణయించారు. ఈ సందర్భంగా మొదట రోజు పూలతో బతకమ్మను ప్రత్యేకంగా అలంకరించి తమ భక్తిని సాటుకున్న వారిని ముగ్గురునిజడ్జీలు ప్రకటించే విధంగాఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఈనాడు ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుక సందర్భంగా మరో ముగ్గురుని ప్రత్యేకంగా బతకమన పేర్చిన వారిని జడ్జీలు నిర్ణయిస్తారు. అంతే కాకుండా చివరి రోజు తొమ్మిదవ రోజు మరో ముగ్గరిని ప్రత్యేకంగా బతుకమ్మను పేర్చిన వారిని సెలెక్ట్ చేసి మొత్తం మూడు రోజులపాటు మూడు బహుమతులు చొప్పున ప్రత్యేకంగా బతకమ్మను అలంకరించినటువంటి మహిళలను ఎంపిక చేసి వారికి రైల్వే కాలనీ కమిటీ ప్రముఖులు ఆధ్వర్యంలో కాలనీవాసులు ఆధ్వర్యంలో మహిళా మణులు ఆధ్వర్యంలో బహుమతులను అందించనున్నారు. ఈ సందర్భంగా వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. చిన్నలు పెద్దలు వృద్ధులు పురుషులు కూడా మహిళా మణులతో పాటు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సంబరాలను జరుపుకున్నారు.గత ఐదు రోజులుగా జరుగుతున్న వేడుకలురైల్వే కాలనీలో ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక ల్లో రైల్వే కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన వారికి సెప్టెంబర్ 28న బహుమతులు అందిస్తాం

-AISF మండల అధ్యక్షులు లిమున్సిఫ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 26 :-

భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని ఎఐఎస్ఫ్ బోథ్ ఆధ్వర్యంలో "భగత్‌సింగ్ టాలెంట్ టెస్ట్ - 2025"ను సెప్టెంబర్ 21న విజయవంతంగా నిర్వహించాం. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు డ్రాయింగ్, వ్యాసరచన మరియు ఇతర విభాగాల్లో చురుకుగా పాల్గొన్నారు. విజేతలకు స్కాలర్‌షిప్‌లు మరియు మెమెంటోలు ప్రదానం చేయబడతాయి. బహుమతుల ప్రదాన కార్యక్రమం సెప్టెంబర్: 28,ఆదివారం రోజునా ఉదయం 9:30 గంటలకు స్థలం: ఏఐటీయూసీ భవన్,బోథ్ గ్రామ పంచాయతీ ఎదురుగా నిర్వహించడం జరుగుతుంది.

BHAGAT SINGH TALENT TEST-2025
Exam date -21-09-2025
AISF-BOATH
1 & 5 CLASS DRAWING TEST

| S.NO | NAMEOFTHESTUDENT | FATHER NAME | SCHOOL NAME | AWARD |
|---|---|---|---|---|
| 1 | Abhiram | Santhosh | Rainbow School Neradigonda | 2000 SCHOLORSHIP MEMENTO |
| 2 | Deekshitha | Pothanna | HW MPPS Kowtha | MEMENTO |
| 3 | M.Anushka | Laxman Rao | Nagabhushnam E/M H/s Boath | MEMENTO |
| 4 | Rathod Sevalal | Rathod Raju | MPPS Nigini | MEMENTO |
| 5 | A. Sanjana | Ramesh | Vedham E/M High School Boath | MEMENTO |
| 6 | K.Nikshitha | Rajendhar | MPPS Kuchalapur | MEMENTO |

AISF-BOATH
Intermediate Essay Writing

| S.NO | NAMEOFTHESTUDENT | FATHER NAME | COLLEGE | AWARD |
|---|---|---|---|---|
| 1 | S.Poojitha | S.Suresh | TG Model Jr College Boath | 2000 SCHOLORSHI MEMENTO |
| 2 | Choudhary Pragathi | Sandeep Choudhari | TG Model Jr College Boath | MEMENTO |
| 3 | Feha Sadaf | MD Fayazuddin | Govt Jr College Boath | MEMENTO |

| S.NO | NAMEOFTHESTUDENT | FATHER NAME | SCHOOL NAME | Marks | AWARD |
|---|---|---|---|---|---|
| | 10thclass | | Max.marks50 | | |
| 1 | Javaji Akshara | Javaji Srinivas | TG MODEL SCHOOL BOATH | 41 | 2000 SCHOLORSHIP MEMENTO |
| 2 | M.Jashwanth | M.Mahendher | Nagabhushnam E/M H/s Boath | 37 | MEMENTO |
| 3 | Bandari Sharanya | Bandari Subhash | TG MODEL SCHOOL BOATH | 36 | MEMENTO |
| | 9thclass | | Max.marks50 | | |
| 1 | J.Ashvitha | J.Srinivas | TG MODEL SCHOOL BOATH | 48 | 2000 SCHOLORSHIP MEMENTO |
| 2 | S.Dhanush | Bhuma Reddy | TG MODEL SCHOOL BOATH | 36 | MEMENTO |
| 3 | M.Pranay Teja | M.Naresh | TG MODEL SCHOOL BOATH | 35 | MEMENTO |
| | 8thclass | | Max.marks50 | | |
| 1 | Shaik Haniya | Shaik Yousufoddin | TG MODEL SCHOOL BOATH | 34 | 2000 SCHOLORSHIP MEMENTO |
| 2 | B.Sathwik | B.Naveen Kumar | St.Thomas E/m H/S Pochera | 33 | MEMENTO |
| 3 | Kathuri.Sudeeksha | Kathuri.Surendhar | TG MODEL SCHOOL BOATH | 33 | MEMENTO |
| | 7thclass | | Max.marks50 | | |
| 1 | Pothuluri Pradeepthi | Pothuluri Naresh | St.Thomas E/m H/S Pochera | 42 | 2000 SCHOLORSHIP MEMENTO |
| 2 | G.Swarali | G.Ram | TG MODEL SCHOOL BOATH | 40 | MEMENTO |
| 3 | K.Vikurvan | K.Kiran Kumar | Nagabhushnam E/M H/s Boath | 40 | MEMENTO |
| 4 | Anika Reddy | Sunil Reddy | Vignan E/M H/S Boath | 40 | MEMENTO |
| | 6thclass | | Max. Marks50 | | |
| 1 | A.Preetham Joshi | A.Narendher | St.Thomas E/m H/S Pochera | 43 | 2000 SCHOLORSHIP MEMENTO |
| 2 | G.Pavani Reddy | Rajeshwer Reddy | TG MODEL SCHOOL BOATH | 42 | MEMENTO |
| 3 | Athram Chaithanya | Athram Sudharshan | St.Thomas E/m H/S Pochera | 41 | MEMENTO |

ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి విద్యార్థులను అభినందించాలని ఎఐఎస్ఫ్ బోథ్ కమిటీ మనవి.

# యువ నాయకులు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం

కొడిమ్యాల సెప్టెంబర్ 26. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా తగు ఏర్పాట్లు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని వీధిదీపాలు వెలగడం లేదని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని యువ నాయకుడు భోగ రాకేష్, వినతి పత్రం రూపంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి (ఈ.ఓ) వంశీదర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా యువ



నాయకులు మాట్లాడుతూ. బతుకమ్మ, దసరా పండుగల ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, బతుకమ్మ తెప్ప వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు వీలుగా గడ్డి, మట్టి, నునుపుగా చేయించి. లైటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ విషయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు భోగ రాకేష్ .చిట్యాల పల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అవతార దర్శనం, ఘనంగా కుంకుమపూజ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి మండపంలో శుక్రవారం శ్రీ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. అమ్మవారు మండపం వద్ద కుంకుమపూజ ఘనంగా నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదం పంపిణీ జరిగింది.ఉత్సవ సమితి



అధ్యక్షుడు బాలకృష్ణ మాట్లాడుతూ భక్తులు, మహిళలు, యువజన సంఘాల సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొనడం వలన కార్యక్రమం శోభాయమానంగా, విజయవంతంగా ముగిసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురోహితుడు రాజేష్ శర్మ,కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే గొడుగు హరి, వినయ్, రమేష్, సంతోష్, రామకృష్ణ, సుధీర్,సతీష్, శ్రీకాంత్, శ్రీనివాస్, చందు, సాయి, సన్నీ, విజయ్ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

మంగపేట,సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక)

భూమి కోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి. తెలంగాణ ఉద్యమంలో స్త్రీ ప్రత్యేకతను చాటుకున్న వీరనారి వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఈ రోజు మంగపేట మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి మండల అధ్యక్షులు నూతులకంటి రాజు ఉపాధ్యక్షు



లు కుదురుపాక జనార్ధన్ ప్రధాన కార్యదర్శి లోంకా రాజు సహాయకార్యదర్శి రాచకొండ గణేష్ ప్రచార కార్యదర్శి వేల్పుల సురేష్ రాచకొండ సోమయ్య వేల్పుల శ్రీను సలహాదరులు నూతులకంటి ముకుందం చల్లగురుగుల తిరుపతి గట్టికొప్పుల ఉపేందర్ పున్నెం వెంకటేశ్వర్లు కొత్తకొండ శ్రీనివాస్ నూతులకంటి రమేష్ సభ్యులు రాచకొండ రాములు వేల్పుల రమేష్ రాచకొండ సత్యం బూర్గడ్డ ముకుందం కొండపర్తి సారయ్య రాజేష్ తాడి రమణ పున్నెం సాయికుమార్ నూతులకంటి గౌరీ శంకర్ మహిళల అధ్యక్షులు పున్నెం నాగలక్ష్మి ఉపాధ్యక్షులు నూతులకంటి రాధికా కార్యదర్శి కొండపర్తి రమ. అరుణ రాచకొండ భరతమ్మ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షానికి జాతీయ రహదారి జలమయం కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో రాత్రి నుంచి కురుస్తున్న వర్షం రవాణా వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేసింది. 65వ జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముత్తంగి ఔటర్ రింగ్‌రోడ్ నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వర్షం కారణంగా రోడ్డుపై నీరు నిలిచి పోవడంతో వాహనాల కదలిక పూర్తిగా నిలిచి పోయింది. ముఖ్యంగా సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రెండు వైపులా కిలోమీటర్ల మేర వాహనాలు కదలకుండా నిలిచిపోయాయి. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు సహా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద నీళ్లలోనే పోలీసులు వాహనాలను క్రమపరుస్తూ ట్రాఫిక్ క్లియర్



చేయడానికి కృషి చేస్తున్నారు. వర్షంలో తడుస్తూ, వాహనాల రాకపోకలు సవ్యంగా సాగేందుకు సిబ్బంది ప్రాణాలు పణంగా పెట్టి కృషి చేస్తున్నారు. అయితే వాహనదారులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకుండా ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. ప్రతి సారి వర్షం పడితే ఇదే పరిస్థితి. సమస్యను పరిష్కరించే చర్యలు మాత్రం కనిపించడం లేదు అని




బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే డి.ఎస్.పి ప్రభాకర్, పటాన్‌చెరు సీఐ వినాయక రెడ్డి, ట్రాఫిక్ సీఐ లాలూ నాయక్ సహా పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని వరద నీళ్లలో వాహనాలను గైడ్ చేస్తూ ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేస్తున్నారు. వర్షం ఆగకపోతే పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

ముధోల్,26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని నాయకులు,రజక సంఘం సభ్యులు అన్నారు. శుక్రవా రం మండల కేంద్రమైన ముధోల్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీంతో పలువురు మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత అని కొనియాడారు. తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, వీడీసీ అధ్యక్షులు విట్టల్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్ బోయిడి అనిల్,నాయకులు తాటివార్ రమేష్, ధర్మపురి శ్రీనివాస్, జీవన్,అనిల్, రజక సంఘాల సభ్యులు భీమన్న, రాజన్న,లస్మన్న,మహే ష్.బాలు తోపాటు తదితరులున్నారు



# ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వనహారం




(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ టీం స్పెషల్ ప్రోగ్రాం ఆరవ రోజు కొనసాగుతున్నది ఈ సందర్భంగా కాస్మిక్ వ్యాలీ వారి ఆధ్వర్యంలో దారి పొడవున వనహారం కార్యక్రమం లో మొక్కలు నాటించడం జరిగింది. ఇదే సమయంలో రహదారి పక్కన గల కంపలను సరి చేయుచు మొక్కల కొరకు గుంతలను ఏర్పాటు చేయబడినవి. మధ్యాహ్నం రఘురాం పర్యవేక్షణలో శ్వాస మీద ధ్యాస కార్యక్రమం నిర్వహించబడినది. కాస్మిక్ వ్యాలీ బాధ్యులు సరోజ, కృష్ణారావు గారి అనుభవాలు వాలంటీర్లతో పంచుకున్నారు. ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావు నిన్నటి ఆరోగ్య పరీక్షల పర్యవేక్షణ, నేటి మొక్కల నాటడం వరకు పర్యవేక్షణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ పి వో నారాయణరావు తదితర అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## దమ్మాయిగూడెంలో విద్యుత్ వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లిన మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో వోల్టేజ్ కరెంట్ సమస్య ఉన్నందున ఆ సమస్యను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ తీసుకెళ్ల గా వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి గురువారం దమ్మాయిగూడెం గ్రామం లోని ఎస్సీ కాలనీ లో 25 కిలోవాట్ ట్రాన్స్ఫార్మ్ ను ఈ రోజు ఏర్పాటు చేశారు దీనికి గ్రామస్తులు మంత్రి కి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ గ్రామ ప్రజలు శ్రీను వీరన్న భద్రయ్య మల్లయ్య ఉప్పయ్య పాపయ్య లాలూ తదితరులు పాల్గొన్నారు.

## వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



కొడిమ్యాల సెప్టెంబర్ 26. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం అధ్యక్షుల ఆధ్వర్యం లో చాకలి ఐలమ్మ. 130వ జయంతి వేడుకలను కొడిమ్యాలలోని చాకలి(చిట్యాల) ఐలమ్మ విగ్రహానికి చిత్రపటానికి.పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన రజక సంఘం సభ్యులు ఇతర నాయకులు,భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. బహుజన చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ పోరాటం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి అని, ఆమె పోరాటం మహిళా లోకానికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులతో పాటు వివిధ కులాల సభ్యులు.వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓం శ్రీ మహా శక్తి దుర్గాదేవి వద్ద కుంకుమార్చన పూజలు

ముధోల్ 26 సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)



దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఓం శ్రీ మహాశక్తి దుర్గామాత వద్ద సా మూహిక కుంకుమార్చన పూజల ను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య కుంకుమార్చన పూజలను నిర్వహించారు. ముందుగా దుర్గాదేవికి మొక్కులను చెల్లించుకొని మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. దీంతో అమ్మవారి దయతో గ్రామస్తులందరూ అష్టైశ్వర్యాలు,ఆ యురారోగ్యాలతో ఉంటూ పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం మహిళలందరికీ కుంకుమార్చన పూజ విశిష్టతను తెలియజేశారు. ర్వాట్లను ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రా మస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించిన అయిత పరంజ్యోతి



మెదక్ జిల్లా చేగుంట మండలం తెలంగాణ పత్రిక 26/09/2025

చేగుంట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అయిత పరంజ్యోతి ఈ సందర్భంగా తను మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం, భూస్వామ్య హక్కుల కోసం మహిళా శక్తిని ఏకం చేసి కొడవలిని ఆయుధంగా చేసుకొని రాక్షస రజాకాల్ రా భూస్వాములను ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఐత పరంజ్యోతి తో పాటు చేగుంట గ్రామ అధ్యక్షుడు శంకర్, ఉప అధ్యక్షుడు యాదగిరి,రవి,బాలయ్య,సాదుల్ల,రాజు , శ్రీధర్, సాయిబాబా, శరత్,నర్సింలు,నవీన్,సంపత్,పాల్గొనడం జరిగినది.

## తెలంగాణ సాహిత్య అకాడమి కవి సమ్మేళనంలో జగిత్యాల కవయిత్రి




జగిత్యాల, తెలంగాణ పత్రిక ప్రతినిది

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన బతుకమ్మ కార్యక్రమం లో భాగంగా తెలంగాణసాహిత్య అకాడమివారి ఆధ్వర్యంలో రవీంద్రభారతి లో జరిగిన కవిసమ్మేళనంలో జగిత్యాల కు చెందిన ప్రముఖ కవయిత్రి రచయిత్రి అయిత అనిత పాల్గొని బతుకమ్మ పై కవితాగానం చేసి,బతుకమ్మ ఆడారు తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి బాలాచారి,గద్దర్ కూతురు వెన్నెల గద్దర్, సామాజిక వేత్త బి.యస్ రాములు గార్లచే సన్మానం పొందారు. ఈ సందర్భంగా సాహితీ వేత్తలు యాకూబ్,నాళేశ్వరం శంకరం, అన్నవరం దేవేందర్,గుండేటి రాజు,వోదెల గంగాధర్,శ్రీలక్ష్మి, లావణ్య అనిత ను అభినందించారు.అనిత మాట్లాడుతూ సాహిత్య అకాడమి నుండి అవకాశం రావడం ఆనందంగా ఉంది అన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి




నూతనకల్,సెప్టెంబర్ 26,(తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండలం మిరియాల గ్రామంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల పశువైద్యాధికారి డా.యం.రవికుమార్, డా. నాగేంద్ర బాబు పశు వైద్య సిబ్బంది సాయి గోపాల్, బోర వెంకన్న, మహేందర్, నాయకులు దరిపెల్లి వీరన్న, పల్ల వెంకన్న,అశోక్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఎదగరాని పశువులను, వ్యాధిగ్రస్త పశువులను, గర్భ సంబంధ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. ఆవులకు ఎడ్లకు మరియు దూడలకు ముద్ద చర్మవ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగింది. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పాలు పెరగడానికి క్యాల్షియం, మినరల్ మిక్సర్ లను పాడి రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

# చిట్కుల్ గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

తిరుగుబాటు తత్వానికి, సామాజిక సమానత్వం కోసం పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. బహుజనుల సంక్షేమం కోసం యోధురాలు అయ్యి, దొరల వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటానికి మార్గ దర్శకమైన ఐలమ్మను స్మరిస్తూ, నీలం మధు ముదిరాజ్ శుక్రవారం చిట్కుల్‌లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగం, ధైర్యం, అమరత్వంతో నిండి ఉంది. నిజాం పాలనలో బహుజనులు దొరలు,



జమీందారుల చేతిలో బానిసలుగా పడ్డారు. ఆ పరిస్థితుల్లో వెట్టి చాకిరి వ్యతిరేకంగా, బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ నిజానికి మార్గదర్శకురాలు అని పేర్కొన్నారు. వీరనారి ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించే ఉద్దేశ్యంతో చిట్కుల్లో ఆమె కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే, ఆమెకు గౌరవార్థం గా హైదరాబాద్‌లోని మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు కేటాయించబడిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ మహనీయుల ఆశయాలను గుర్తించి నట్లు తెలిపారు. నీలం మధు ముదిరాజ్, సభ్యాంగం లో సాధించబడిన హక్కుల కోసం, సబ్బండ్, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ సం.చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్ మరియు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గూడూరును నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

– రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవ తీర్మానం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం సెప్టెంబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున గూడూరుమండల కేంద్రంలో, గూడూరును నియోజక వర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్, బిజెపి టీఆర్ఎస్, ఎంసిపిఐ(యూ), సిపిఎం ఎల్ న్యూ డెమోక్రసీ, వివిధ కుల సంఘాల అధ్యక్షులు సంయుక్తంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియోజక వర్గ సాధన సమితి కన్వీనర్ మీ రెడ్డి సురేందర్ మాట్లాడుతూ 2026 సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియోజకవర్గాల పునర్విభజన, డీ లిమిటేషన్ ఏర్పాటు చేయబోతున్నారని గుర్తు చేశారు. గూడూరు గతంలో తాలూకాగా, సమితిగా, నేడు సర్కిల్‌గా గూడూరు కేంద్రంగా పరిపాలన కొనసాగు



తుందన్నారు. నియోజకవర్గం ఏర్పాటుకు అన్ని అర్హతలు, హంగులు కలిగి ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం, అభివృద్ధి కోసం ఎంతైనా అవసరం ఉందని, ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గం ఏర్పాటు కోసం చేసే ఉద్యమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గూడూరు నియోజకవర్గ సాధన కోసం, అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో మండల కన్వీనింగ్ కమిటీని వేశారు. కన్వీనర్ గా మేరెడ్డి సురేందర్, కో కన్వీనర్లుగా జోగా రణధీర్, నూకల సురేందర్, బీరం శ్రీపాల్ రెడ్డి, చీదురు వెంకన్న, ముఖ్య సలహాదారులుగా జలగం సంపత్ రావు, కత్తి స్వామి, చెల్పూరి వెంకన్న, రూపురెడ్డి వెంకట రెడ్డి, నూకల ఉపేందర్ లను, సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల పెద్దల సమక్షంలో కమిటీని ఎంపిక చేశారు. మండల మెంబర్లుగా అన్ని కుల సంఘాల, మండల అధ్యక్షుల ను, అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేశారు. ఈనాటి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల బాధ్యులు గుర్రపు ఏకాంబరం, ఎస్ కె. ఖాషీం, పొన్నం వెంకన్న గౌడ్, పొడుగు కృష్ణమూర్తి, బండి శ్రీను, పోగులకొండ ఐలయ్య, అడ్డూరి బ్రహ్మాచారి, వల్లపు శ్రీనివాస్, బోడ ఎల్లయ్య, ఎడ్ల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూమికోసం, భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ

సంగారెడ్డి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం ,భుక్తి కోసం పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని సంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరే ట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ముందుగా కలెక్టరేట్ సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్యతో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ లోని





సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన దీర వనిత చాకలి ఐలమ్మ అని , రజాకర్ల ఆకృత్యాలను, ఆగడాలను నిరసిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో ముందు వరుసలో నిలిచిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి నిజమైన కృషి పాలనపై పోరాటం చేసిన దీర వనితగా ఐలమ్మను కొనియా డారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మహిళా శక్తి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్, బీసీ సంఘాలు, రజక సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి కలెక్టర్ ఆశీష్ సంగ్వన్

సదాశివనగర్, సెప్టెంబర్26 (తెలంగాణ పత్రిక):

ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని ఆశీష్ సంగ్వన్ సూచించారు.శుక్రవారం సదాశివ నగర్ మండలం ఆదర్శ పాఠశాల జరుగుతున్న ప్రోసిడింగ్ అధికారుల శిక్షణ తరగతులను పరిశీలిం చారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియా శీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్వోలు నోటిఫికేషన్ జారీ చేసి సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకోవాలన్నారు. బ్యాలేట్ పేపర్‌లో



అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు.అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పి స్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పని సరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదిం చబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి,అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికలు సజావుగా జరగాల ంటే పూర్తి అవగాహన ఉండాలని శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధం గా ఎన్నికల ప్రక్రియలో పూర్తి బాధ్యతాయుతంగా ఉండాలని పొరపాట్లు జరుగుతే చట్టపరమైన చర్యలు ఉంటా యని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి,జిల్లా పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు,డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్,ఎంపీడీఓ సంతోష్ కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, మండల విద్యాధి కారి యోసఫ్, మండల పంచాయతీ అధికారి సురేందర్ రెడ్డి,మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో స్టూడెంట్స్ పేరెంట్స్ తో, అధ్యాపకుల సమావేశం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం సెప్టెంబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపట్టిన, నూతన సంస్కరణలు, విద్యార్థి యొక్క ప్రగతిని, విద్యార్థుల హాజరు శాతాన్ని అదేవిధంగా భవిష్యత్తు విద్యాభివృద్ధికై తల్లిదండ్రులు అలాగే అధ్యాపకుల సమావేశం శుక్రవారం రోజున, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి మంచి స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పరుశురాములు తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మంచి విద్యను అందిస్తున్నామని, అన్ని రకాల సౌకర్యాలు కలిగిన కళాశాల అందుబాటులో ఉందని, క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థులను తీర్చిదిద్దుతు ఉన్నామని, విద్యార్థులకు ఆటలను, క్విజ్,ఎన్ఎస్ఎస్. ద్వారా సామాజిక సేవ దృక్పథాన్ని పెంపొందించే కార్య క్రమాలు, విద్యతోపాటు నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులను రోజు వారిగా తప్పనిసరిగా కళాశాలకు పంపించే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

- ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసు కోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించు కొని శు క్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంఘ నాయకులతో కలసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆమె ధైర్యసాహసాలు, సమానత్వం కోసం చేసిన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ భూ హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా పోరాట యోధురాలుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచార





న్నారు. పోరాటం సామాజిక సమానత్వానికి, మహిళా సాధికారతకు నాంది పలికిందని, ఈ తరం యువత ఆమె స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, సామాజిక చైతన్యానికి మార్గదర్శి, ఆమెను స్మరించుకోవడం ద్వారా కొత్త తరాలు సమాజ నిర్మాణానికి దిశా నిర్దేశం పొందుతాయి" అని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆమె త్యాగాలను స్మరించుకోవడం, కొత్త తరాలకు తెలియ జేయడం జరుగుతోందనీ, ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమ ములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం.సర్దార్ సింగ్, మణికంట రజక సంఘం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహణ కమిటి అధ్యక్షుడు నగరపు రమేష్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, రజక సంఘం మహిళ అధ్యక్షురాలు బండి అరుణ, సహాయ కార్యదర్శి గూడెళ్ళి ఓదెలు, కొత్త పెల్లి దయాకర్, సలహాదారులు నేరెళ్ళ శంకర్, జాలిగం శ్రీనివాస్, కమిటి సభ్యులు పావురాల బిక్షపతి, వడ్డేపల్లి సారంగపాణి నాంపెల్లి స్వామి, వైనాల సదానందం, బి సి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సాడలు, కుమారస్వామి, ప్రతాప్,నాల్గోవ తరగతుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అయోధ్య స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేయండి

- అనుమతి కోరుతూ తహసిల్దార్ నరేష్‌కు వినతిపత్రం అందించిన సామాజిక కార్యకర్త కర్నె రవి

పినపాక,, సెప్టెంబర్ 26,తెలంగాణ పత్రిక:

బడుగు బలహీన వర్గాల కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ బొల్లోజు అయోధ్య గారి జీవితం ఒక పుస్తకమని, అలాంటి మహనీయుడిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మణుగూరు సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి అన్నారు. అయోధ్య స్వస్థలం రామానుజవరం గ్రామంలో 90 అడుగుల



స్మారక స్థూపం నిర్మించాలని, మణుగూరు లారీ యూనియన్ ఆఫీస్ వద్ద అయోధ్య గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ, రవి శుక్రవారం మణుగూరు మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ గారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ. కామ్రేడ్ అయోధ్య గారు జీవితాంతం ప్రజల సమస్యల పరిష్కారం కార్మికుల హక్కుల సాధన బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు అని కొనియాడారు. మణుగూరు ప్రాంతంలో సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటం చేసిన కార్మిక పక్షపాతి అయోధ్య అని అన్నారు. ఆ మహనీయుడి సేవలు ఆలోచనలు స్ఫూర్తి ఎల్లప్పుడూ ప్రజల్లో నిలిచి ఉండేలా రామను జవరం గ్రామంలో ఆయన జ్ఞాపకార్థం 90 అడుగుల స్మారక స్థూపాన్ని ప్రజలు కార్మికులు కర్షకులు అందరి సహకారం ఉండాలని రవి ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

-సొంత ఇంటిని నిర్మించుకోవడం ప్రతి పేదవాడి కల

-అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ

పినపాక, సెప్టెంబర్ 26, తెలంగాణ పత్రిక

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జీవీర్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇళ్ల పథకంకు అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ పథకం అమలు చేస్తోందని అన్నారు. నియోజక వర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పినపాక నియోజకవర్గంలో ఆదివాసీలు, వెనుకబడిన కులాలవారు, పేదవారు ఎక్కువగా ఉన్నందున





3,500 ఇల్లు సరిపోవు అదనంగా మరొక 1000 ఇల్లు కావాలి అని రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరగా తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేమత్ రెడ్డిని సంప్రదించి అదనంగా 1000 ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. పూరిగుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో ఉంటున్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సొంత స్థలం ఉన్నవారికి తొలి దశలో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందించడమే ఇందిరమ్మ ఇళ్లు పథకం ముఖ్య ఉద్దేశ్యం తెలియజేశారు. సొంత ఇల్లు నిర్మించుకోవడం అనేది ఎలాంటి వారికైనా ఒక అపురూపమైన కలన్నారు. పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇందిరమ్మ ఇళ్లు పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో నిరుపేదలైన, సొంత ఇల్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం 5 లక్షల రూపాయలు అందిస్తారన్నారు. ఇంటి నిర్మాణం 4 దశల్లో ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని, అర్హులైనటువంటి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడకూడదని తెలియజేస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపాలకృష్ణ గారుతహసిల్దార్, ఎంపీడీఓ సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ వినీత, ఏఈ వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ దుర్గాభవాని, ఎఫ్ఆర్ఓ తేజస్విని, ఏపీవో వీరభద్ర స్వామి, ఏఈ ఇరిగేషన్ నరేష్, మండల అధ్యక్షులు గౌడిశాల రామనాథం, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమిం చారని చెప్పారు. ఇలాంటి మహానీయుల చరిత్రను భావితరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరు సమిష్టిగా పని చేయాలని అన్నారు 1940-44 మధ్య కాలంలో





విస్నూర్‌లో దేశ్‌ముఖ్, రజాకార్ల ఆరాచకాలపై ఎదురు తిరిగి పోరాట యోధురాలు ఐలమ్మ అని, తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి మహిళల్లో స్ఫూర్తిని నింపిన వీర వనిత అని కొనియాడారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.ఈ కార్యాక్రమంలో పి. విజయలక్ష్మీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా అధికారులు బి.సి.సంఘ నాయకులు నేరెళ్ళ రమేష్ ,అజిత్ కుమార్ సర్వేశ్ , కె. వసంత రావు ,బి. శ్రీనివాస్, ఆర్. వెంకటయ్య , ఎం. బిక్షం , బి. జయమ్మ ,కొదుమురి సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తంగి పలు కాలనీలు జలమయం- ప్రజలను పరామర్శించిన ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా ముత్తంగిలోని పలు కాలనీలు జలమయ్యాయి. రోడ్లు, ఇళ్లు నీటమునిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లో నుంచే బయటకు రావలేని పరిస్థితి నెలకొనగా,కుటుంబాలు ఆందోళనలో గడుపుతున్నాయి. ఈ నేపథ్యం లో ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలతో కలిసి ముత్తంగిలోని సుమారు 15కాలనీలను సందర్శించారు. బాధితులను పరామర్శించి భరోసా కల్పించారు. అనంతరం సంబంధిత మున్సిపాలిటీ కమిషనర్, ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడుతూ వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచనలు జారీ చేశారు. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ సూచించారు.

## తెలంగాణ వీర ధీర వనిత, చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

-మహిళా చైతన్యానికి ప్రత్యేకంగా నిలచిన చిట్యాల ఐలమ్మ



పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని తిలక్ నగర్‌లో శుక్రవారం తెలంగాణ వీర వనిత,చాకలి ఐలమ్మ,విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి, విముక్తి కోసం,తెలంగాణ వీర ధీర వనిత, సాయిధ పోరాట కాలంలో, తన హక్కుల సాధన కోసం, నిజం నవాబును, వ్యతిరేకించడం జరిగినది. మహిళ చైతన్యానికి, ప్రత్యేకంగా నిలిచిన చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నాము. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి రామ్మూర్తి, అధ్యక్షులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి నవీన్, కుమారస్వామి, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, పవనూరి లక్ష్మణ్, ఎలా పోతారం మొగిలి, ముక్కెర రాజసం, బొడ్డుపల్లి సంపత్, దొడ్డిపల్లి కొమరయ్య, ముత్తునూరి మల్లికార్జున్, కనకయ్య, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు, భూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమన్, బిమోజు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుడిసె సదానందం

- నేడు బాధ్యతల స్వీకరణ
- అక్టోబర్ 1 నుండి పదవిలో కొనసాగుట



వేములవాడ, సెప్టెంబర్,26, తెలంగాణ పత్రిక.

వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగను న్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి, గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన చెరి ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొన సాగాలని నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం మేరకు మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు



వేములవాడ, సెప్టెంబర్,26, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్ నాయకులు పుల్కం రాజు, అబ్దుల్ రజాక్, అక్కనపల్లి నరేష్, కొక్కుల రాజు, సాయిని అంజయ్య, మరిపెల్లి రాజు, తదితరులు ఉన్నారు.

## వేములవాడ పట్టణంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



వేములవాడ, సెప్టెంబర్,26, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ఉన్నటు వంటి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి మార్కెట్ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్తాది కృష్ణ నాయకులుయు సంఘ స్వామి యాదవ్, అబ్దుల్ రజాక్, మైలారం రాము, మ్రరిపల్లి రాజు, కొక్కుల రాజు, రాజేశం, నరేష్ తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



సదాశివపేట,సెప్టెంబర్ 26,(తెలంగాణ పత్రిక)

శుక్రవారం నాడు రజక కేరిలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం అధ్యక్షుని పంచలింగాల హనుమాన్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పంచలింగాల హనుమాన్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మను మన రజక సంఘం వారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దికుంట సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు పట్లూరి నం సింహా రాజు, ప్రధాన కార్యదర్శి మచుకూరి తుకారాం, కోశాధికారి గార్లపల్లి అనిల్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పట్లూరి రాజేష్, సలహాదారులు గురజాద అమర్నాథ్, పట్లూరి గోవర్ధన్, గొల్లపల్లి శ్రీనివాస్, గార్లపల్లి శ్రీనివాస్, పట్లూరి మల్లేశం, పట్లూరి కిషోర్, హాస్పిటల్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 26, తెలంగాణ పత్రిక



మండలంలోని పాత కొమ్ముగూడెం రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట యోధురాలు వీర వనిత చిట్యాల( చాకలి) ఐలమ్మ 130 జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం గ్రామ అధ్యక్షుడు అలవాల రవి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామ్యక పోరాటాల స్ఫూర్తిగా నిలిచేయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సోదరులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత తో ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుంది

- బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్....

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

గాజుల రామారం డివిజన్ పరిధి ప్రొఫెసర్ జయశంకర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమని, కాలనీ



వాసులంతా ఒక్కతాటి పై ఉన్నపుడే అభివృద్ధి జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చందు సుంకరి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దులప్ప, నవీన్, శివా నాయక్, ప్రసాద్, గౌస్, నూతన అధ్యక్షులు బి. సంగమేశ్ (మహేష్), ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి శరణప్ప, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభాకర్ ఇతర సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మా కళాశాల లక్ష్యం

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి..
- ఘనంగా సాగిన బతుకమ్మ సంబరాలు..
- నూతన ప్రెస్ కమిటీ సభ్యులను సన్మానించిన అధ్యాపక బృందం..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక).

ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక యందు డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం శుక్రవారం తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ కే రాజి రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటడానికి ఫిజిక్స్ వాళ్ళ,ఖాన్ అకాడమీ, క్లాట్ ద్వారా శిక్షణ అందించబడుతుందని, పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి



కళాశాలలో వారానికి ఒకరోజు స్పోర్ట్స్,గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని,కళాశాల మౌలిక వసతులు మైనర్ రిపేర్ కొరకు వీణవంక జూనియర్ కళాశాలకు రూ 5,30,000 ల మంజూరు చేయడం జరిగింది. కళాశాలకు పదివేల రూపాయలు స్పోర్ట్స్ మెటీరియల్సు కొనుగోలు చేయడం జరిగింది. బతుకమ్మ సంబరాలలో భాగంగా కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అలాగే నూతనంగా ఏర్పాటైన వీణవంక ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని జూనియర్ కళాశాల అధ్యాపక బృందం శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలుపుతూ, ఘనంగా






సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నూతన సంక్షేమ సంఘాలు కీలకంగా వ్యవహరించాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి 2 బి హెచ్ కే సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రజా ప్రతినిధుల కు సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ బ్లాక్ నూతన చైర్మన్ సౌమ్య, వైస్ చైర్మన్ దమయంతి, ప్రధాన కార్యదర్శి తస్లీమ్ బేగం, కోశాధికారి ప్రమీల, సభ్యులు అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ 130వ జయంతి వేడుకలు. ఐలమ్మ విగ్రహా భూమి పూజ

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్::

ఏటూరునాగారం మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆరెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ తెలంగాణ వీర వనిత, ధైర్య శాలి చాకలి(చిట్యాల) ఐలమ్మ అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నది.నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ ఐలమ్మ సాగు చేసిన పొలాన్ని తన పేరున రాయించుకొని ఆ పొలం తనదేనని,ఆ పంట కూడా తనదేనని తన మనుషులను పంపించాడు. దేశ్ ముఖ్ గుండాలతో పోరాటం చేసి తన పొలాన్ని తను కాపాడుకుంది తాను చేసిన ఆనాటి ఉద్యమమే, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయింది.ఆ తర్వాత మలి దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందిచాకలి ఐలమ్మ ధైర్యం,తెగువ చూపుతూ ఆనాటి దేశ్ ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించింది. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మ లాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలు, ఐలమ్మ స్ఫూర్తి తోనే మాజీ సీఎం



కెసిఆర్ తెలంగాణ సాధించారు. పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తున్నారు. అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారింది. ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించే విధంగా చర్య చూపిన మాజీ సీఎం కెసిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని అనంతరము చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ చేశారు. అనంతరం రజక సంఘం సభ్యులు, మహిళలు మిఠాయిలు తింటూ వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం రజక సంఘం అధ్యక్షులు పర్వతాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కుదురుపాక రాజేష్, పర్వతాల రమేష్, కోశాధికారి పర్వతాల కుమారస్వామి,కార్యవర్గ సభ్యులు పర్వతాల భిక్షపతి,పర్వతాల శ్రీను,పర్వతాల ఎల్లయ్య, పర్వతాల రమేష్ (పెద్దోడు ),వడ్డేపల్లి హరీష్, కుదురుపాక ప్రవీణ్,పర్వతాల రాంబాబు, ప్రచార కార్యదర్శులు పర్వతాల విష్ణు సూర్యవర్ధన్,కుమ్మరికుంట్ల సతీష్,



పర్వతాల రవి,గౌరవ సలహాదారులు పర్వతాల నర్సయ్య, పర్వతాల సమ్మయ్య, పర్వతాల పోషాలు, పర్వతాల సమ్మయ్య,పర్వతాల అన్వేష్, కుదురుపాక గిరిబాబు,మాదారపు నాగేష్,మహిళలు పర్వతాల లక్ష్మి,పద్మ, రేణుక, దివ్య, ఉషారాణి, మమత, జానకి, కుదురుపాక ధనమ్మ, జయమ్మ, సౌమ్య, మడిగేల కొమురమ్మ,బీఆరెస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్, కాకులమర్రి భాస్కర్ రావు,తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, గండేపల్లి నర్సయ్య, మాదరిరామయ్య,కోమిరే చంద్రమౌళి,కూనూరు అశోక్,మండల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న మహిళా నాయకురాలుకు పరామర్శ

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

దుబ్బాక, సెప్టెంబర్26 (తెలంగాణ పత్రిక):

తోగుట గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత లక్ష్మి ప్రమాదవశాత్తు గజ్వేల్ లో కరెంట్ సర్క్యూట్ తో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్ లోటస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆసుపత్రిలో వారిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేడు, రేపు భారీ వర్ష సూచన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక లో ఉన్నది.
- ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వండి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్26 తెలంగాణపత్రిక ములుగు జిల్లా స్టాపర్:

నేడు, రేపు రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని



అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అయ్యప్ప కాలనీ ముఖద్వారం శంకుస్థాపన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

గాజుల రామారం డివిజన్ మెట్కాన్ గూడ అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో నూతనం గా నిర్మించనున్న కాలనీ అయ్యప్ప దేవాలయ కాలనీ ముఖద్వారం కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాలనీ ముఖద్వారం అభివృద్ధికి సూచిక అని, కాలనీ వాసులంతా ఒక్కతాటిపై ఐకమత్యంగా ఉన్నపు డే కాలని అభివృద్ధి సాధ్యమన్నారు. కాలనీలో



అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జయరాం, ప్రధాన కార్యదర్శి నరేంద్ర సర్కార్, సలహాదారులు ఈశ్వర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, తిరుపతి రెడ్డి, రాజు గౌడ్, సతీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, నవీన్, ప్రసాద్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత





-ఆమనగల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ మిస్కిన్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి లబ్ధిదారునీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ద్వారా మంజూరైన చెక్కును మొహమ్మద్ మిస్కిన్ కు అందచేయడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇటీవల దురదృష్టావతు ఏదో రకంగా అనారోగ్యం పాలైన పేదలకు సిఎంఆర్ఎఫ్ డబ్బులు చేయుతనిస్తుందని అన్నారు. పార్టీ నాయకత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో నిలబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భవిష్యత్తులో మరింత మందికి ఆరోగ్య సంబంధిత సాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, వేణుపంతులు, లకుపతి నాయక్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, యాదయ్య, కృష్ణ, కమల్, సందీప్, పండు, మహేష్, శ్రీకాంత్, రమేష్ మరియు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఖోబ్రగడె రాజ బావు 100 వ జయంతి



వాంకిడి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):-

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఖోబ్రగడె రాజ బావు 100వ జయంతి జరిపారు. బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మహుల్కర్ అశోక్ మాట్లాడుతూ, రాజ బావు 1950-84 మధ్య రాజ్యసభ సభ్యులుగా, 1969-72వరకు డిప్యూటీ చైర్మన్‌గా సేవలందించారని చెప్పారు. అంబేద్కర్ దత్త పుత్రుడిగా భావించిన రాజ బావును ఆర్పీఐ అధ్యక్షునిగా నియమించారని తెలిపారు. కార్యక్రమంలో దుర్గం దుర్గాజి, విజయ్ ఉగ్రే, రాజేశ్వర్ ఉగ్రే, శ్యాం రావు లహుజి దుర్గే తదితరులు పాల్గొన్నారు.

## స్టాటర్స్ అడ్డాను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డు నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన స్టార్టర్స్ అడ్డా కేఫ్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంబించారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడు తూ ప్రజలకు నాణ్యమైన, మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని, కేఫే విజయవంతంగా మంచి లాభాలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, హరి కిరణ్ పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కి ఆహ్వానాల వెల్లువ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యతిధిగా ఆహ్వానించారు. వీనస్ ఎంక్లేవ్ కాలనీ వాసులు దసరా ఉత్సవాలకు ముఖ్యతిధిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే ని కోరారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గుప్తా, శేఖర్, వల్లపు వేణు, సురేష్, శేఖర్, తాటి చంద్రకాంత్, హర్ష గుప్తా, లక్ష్మణ్, ఆనంద మారుతి, ప్రియాంక, శిల్ప, నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రిత్విక్ సాయి వైన్స్ లో చోరీ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని నెక్కొండ రోడ్డులో గల రిత్విక్ సాయి వైన్స్ లో, బుధవారం రోజున తేదీ: 24.9.2025 రాత్రి షాప్ ని మూసివేసి, ఇంటికి వెళ్లి తిరిగి మరునాడు గురువారం తేదీ: 25.9. 2025 ఉదయం అందాద ఐదున్నర గంటలకు, స్వీపర్ వచ్చి షాప్ తీసి ఊడిసే క్రమంలో అక్కడ షో కేజీ లో పెట్టిన మొత్తం మందు బాటిల్స్ దొంగలించ బడినాయి. తర్వాత సిసి కెమెరాలు చూడగా అర్ధరాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి, వైన్స్ తూర్పు వైపున గల ద్వారం నుండి తలుపులు పగలగొట్టుకొని లోపలికి వచ్చి, 1,68,700/ - విలువగల మద్యం బాటిల్స్ అదేవిధంగా 30 వేల విలువచేసే లాప్టాప్ ను దొంగలించి తీసుకువెళ్లారు. మొత్తం దొంగిలి ంచిన ప్రాపర్టీ విలువ 1,98,700 రూపాయలు. ఇట్టి విషయంపై రుత్విక్ సాయి వైన్స్ ఓనర్ పూణే ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, గూడూరు పోలీస్ సబ్ ఇన్ - స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్26(తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు , ఓబీసీ నేతలు కరీంనగర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా తెగించి కొట్లాడిన వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని , ఆదర్శాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో నగర మాజీ మేయర్ సునీల్ రావు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు , మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఏన్నం ప్రకాష్ , రాపర్తి ప్రసాద్ ,ప్రవీణ్ , కటకం లోకేష్ , తొర్తి శ్రీనివాస్ , రవీందర్ ఉప్పరపల్లి శ్రీనివాస్ , సంపత్,మహేష్, ముదిగంటి కుమార్, అరవింద్ ,భరత్ వెంకటసాయి, ప్రవీణ్ ,అనుదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రులు

-తిమ్మాయిపల్లిలో కుంకుమార్చన



నంగునూరు సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలో దేవి శరన్నవరాత్రులు ఘనంగా సాగుతున్నాయి. దేవి శరన్నవ రాత్రుల్లో ఐదవ రోజు అయిన శుక్రవారం అమ్మవారి మండపం వద్ద కుంకుమ అర్చనలు నిర్వహించారు. హనుమాన్ సేవా సమితి, రెడ్డి సంఘం, ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కుంకుమ అర్చనలు చేశారు. పురోహితులు అజయ్ శర్మ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులలో అయిదవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు ఇస్తుందని తెలిపారు. కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దాత చేర్యాల రమాదేవి-రాజు దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి, ది రాక్ స్టార్ యూత్ సభ్యులు, మహిళలు, భక్తులు, చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సురేష్ ఆత్మారామ్ మహరాజ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

-వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ



కొడిమ్యాల, సెప్టెంబర్ 26: తెలంగాణ పత్రిక.

పూజ్య గురువులు, చిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు, కొండగట్టు గిరిప్రదక్షిణ చేపట్టిన మహనీయుడు శ్రీ సురేష్ ఆత్మారామ్ మహరాజ్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కరీంనగర్‌లోని వి.బీ.ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో,సంస్థ వ్యవస్థాపకుడు సీపెల్లి వీరమాధవ్ సమక్షంలో వృద్ధాశ్రమంలో సుమారు యాభై మంది అనాథ వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమానికి శ్రీ సురేష్ ఆత్మారామ్ మహరాజ్ స్వయంగా నాయకత్వం వహించారు.కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇజ్జగిరి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, నరహరి రామకృష్ణ రెడ్డి, గౌతమ్ విశిష్ట శ్రీనివాస మిత్రులు పాల్గొన్నారు.

# ముదిరిన వివాదం.. బరేలిలో ఘర్షణలు, పోలీసుల లాఠీచార్జి

**-మొదటి పేజీ తరువాయి:** కొద్దివారాల క్రితం మొదలైన 'ఐ లవ్ మహమ్మద్' పోస్టర్ వివాదం ఉత్తరప్రదేశ్ లోని బరేలిలో ఒక్కసారిగా భగ్గుమంది. శుక్రవారం ప్రార్థనల అనంతరం ఒక వర్గం వారు పెద్దఎత్తున గుమిగూడి పోలీసులపై రాళ్లు రువ్వడంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. దీంతో తీవ్ర ఉద్రికత్తలు నెలకొన్నాయి. 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ప్రదర్శన నిర్వహించేందుకు స్థానిక మౌలానా, ఇత్తెహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ మౌలానా తౌకీర్ రజా పిలుపునిచ్చారు. దీంతో శుక్రవారం ప్రార్థనలు ముగియగానే ఆ వర్గానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున బరేలిలోని ఇస్లామిక్ గ్రౌండ్ సమీపంలో గుమిగూడారు. ముందస్తుగా పోలీసులు భారీగా మోహరించారు. కొందరు అభ్యంతరకరమైన నినాదాలు చేయడంతో పాటు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. దీంతో పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. ముందస్తు కుట్ర.. 10 మంది పోలీసులకు గాయాలు ఆందోళనకారుల దాడిలో 10 మంది పోలీసులు గాయపడినట్టు బరేలీ ఇన్‌స్పెక్టర్ అజయ్ సాహ్ని తెలిపారు. పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి నమాజ్ పూర్తికాగానే ఇళ్లకు చేరుకోవాలని ప్రజలను కోరామని, అయితే గుంపులోని కొందరు రాళ్లు రువ్వుతూ కాల్పులకు దిగారని చెప్పారు. ఘటన స్థలిలో కొన్ని ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇది ముందస్తు కుట్రగా కనిపిస్తోందన్నారు. ఈనెల 4న మొదలైన వివాదం కాన్పూర్‌లో ఈనెల 4న మిలాద్-ఉన్-నబి ఊరేగింపు సందర్భంగా మార్గమధ్యంలో ఒక టెంట్‌కు 'ఐ లవ్ మహమ్మద్' పోస్టర్ తగిలించారు. ఈ లైట్‌బోర్డుపై స్థానిక హిందూ గ్రూపులు అభ్యంతరం వ్యక్తం చేశాయి. దీంతో ఆ టెంట్‌ను పోలీసులు తొలగించారు. 9 మంది గుర్తుతెలియని వ్యక్తులతో సహా 15 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఆ తర్వాత కూడా రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా ప్రదర్శనలు చోటుచేసుకున్నాయి. కాన్పూర్ ఘటనను ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సమర్థించారు. ఎవరైనా 'ఐ లవ్ యూ' చెబితే అందులో సమస్య ఏముంది? ఈ చర్యతో ముస్లిం దేశాలకు మీరు ఏమి చెప్పదలచుకున్నారు? 'ఐ లవ్ మహదేవ్' అంటే తప్పుందా? ఆ విధంగా చేసుకోవచ్చు, అది వారి విశ్వాసం. ఇది ఒకరకంగా ముస్లింలను సామాజికంగా బాయ్‌కాట్ చేయడమేనని ఆయన విమర్శించారు.

# చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

-తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ



విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మగారి పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తిదాయకమని, ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు అని, ఆమె ధైర్యం పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు.

# గ్రూప్ వన్ ఫలితాల్లో సత్తా .... ఏ టీ వో గా ఉద్యోగం

-గ్రూప్ వన్ లో 106 వ ర్యాంకుతో ప్రతిభ

-ఇప్పటికే గ్రూప్ - 4 ఉద్యోగం

నంగునూరు, సెప్టెంబరు 26(తెలంగాణ పత్రిక):

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సిరికొండ అర్చన సత్తా చాటారు. తన పట్టుదల, అకుంఠిత దీక్షతో ఉన్నత స్థానాలను సాధించారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే, తమ తొలి ప్రయత్నంలోనే గొప్ప విజయం సాధించి స్ఫూర్తిగా నిలిచారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నా, ఉన్నత స్థానం కోసం ఆహర్నిశలు శ్రమించి విజయతీరాలకు చేరుకున్నారు. ఈ విజయం వ్యక్తిగత సామర్థ్యాన్ని అంకిత భావాన్ని చాటి చెప్పడమే కాక, సరైన ప్రణాళికతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది. నంగునూరుకు చెందిన స్వర్ణ కారులైన సిరికొండ భూశంకర్, లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. కుమార్తె అర్చన, ఇద్దరు కుమారులు సాయిరాం, రోహిత్ ఉన్నారు. స్వర్ణకారునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే భూశంకర్ తమ పిల్లల చదువుపై శ్రద్ధ కనబరిచాడు. పెద్ద కుమారుడు సాయిరాం బీ టెక్ చదివి విప్రో కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తుండగా, రెండో కుమారుడు రోహిత్ ఇంటర్ చదువుతున్నాడు. ఏకైక కుమార్తె అర్చన మొదటి నుంచి చదువులో



చురుకుగా ఉండేది. దీంతో ఆమె ఆసక్తికి అనుగుణంగా చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. దీంతో నంగునూరులో 7వ తరగతి వరకు చదివిన అర్చనను సిద్ధిపేటలో గౌతం మోడల్ స్కూల్లో చేర్పించారు. ఈ పాఠశాలలో చదివిన అర్చన 2015 లో ఎస్ ఎస్ సీ లో 10 జీపీఏ సాధించింది. హైదరాబాద్ లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ఎం ఈ సీ చదివి 977 మార్కులతో 2017లో ఉత్తీర్ణత సాధించింది. అనంతరం ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కళాశాలలో బీఏ(ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం) చదివి 8.734 సీజీపీఏతో 2020 లో ఉత్తీర్ణురాలైంది. డిగ్రీ పూర్తయిన వెంటనే రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ జారీ చేసిన నోటిఫికేషన్లలో పరీక్షలకు మొదటి సారి హాజరై ప్రతిభ కనబరిచింది. గ్రూప్ - 4 పరీక్షలో



182.075 మార్కులు పొందారు. రాష్ట్ర స్థాయిలో 1469 ర్యాంకు సాధించి జూనియర్ సహాయకులు(జూనియర్ అసిస్టెంట్ - జే ఏ)గా ఎంపికయ్యారు. గత డిసెంబర్ నెలలో జే ఏ గా సిద్ధిపేట అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉద్యోగంలో చేరి అక్కడ పని చేస్తున్నారు. తాజాగా ప్రకటించిన గ్రూప్ - 1 ఫలితాల్లో 486.5 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 106 వ ర్యాంకు సాధించి ఏటీవో ఎంపికయ్యారు. మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ - 1 సర్వీసు కు ఎంపికవడం పట్ల అర్చనను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చన మాట్లాడుతూ తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహం వల్లనే మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ - 1 సర్వీసుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని చెప్పారు. సరైన ప్రణాళికతో చదివితే విజయం సాధించడం సులభమేనన్నారు. సివిల్ సర్వీసుల్లో అత్యున్నత సర్వీసు ఐ ఏ ఎస్ సాధించడమే తన లక్ష్యమని అందుకోసం కృషి చేస్తానని వివరించారు.

# స్థానిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

నంగునూరు, సెప్టెంబరు 26(తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు రైతు వేదికలో శుక్రవారం ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకంగా మారుతుందని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు జాగ్రత్తగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.



మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వార్డు సభ్యుల ఎన్నిక కోసం తెలుపు రంగు బ్యాలెట్ పేపర్, సర్పంచ్ పదవికి గులాబీ రంగు బ్యాలెట్ పేపర్,



ఎంపీటీసీ ఎన్నికకు గులాబీ రంగు, జెడ్పీటీసీ ఎన్నికకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ ఉంటుందని చెప్పారు. ఛాలెంజ్ ఓట్లు, టెండర్ ఓట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వై.రాంగోపాల్ రెడ్డి, బాలరాజు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.

## ప్రతిభగల క్రీడాకారునికి క్రికెట్ కిట్ట్ అందజేసిన శ్రీదేవి టీచర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 26: పెబ్బేర్ పట్టణ:

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని గల శంకర్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, పొరుగు రాష్ట్ర నుంచి అండర్ 19 లో వరుస విజయాలతో ముందు ఉన్నారు. శంకర్ క్రికెట్ అకాడమీలో 2022 సంవత్సరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారుడు చరణ్ తండ్రి శేఖర్ అండర్ 19 టోర్నమెంట్లలో విభాగంలో మహబూబ్ నగర్ జిల్లా, వరంగల్ జిల్లా, లక్నో, మేడ్చల్ హెచ్ సి యు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో ఇలా ఎన్నో టోర్నమెంట్లలో తన సత్తా చాటుతూ ఆల్ రౌండర్ గా ప్రతిభ కనబరుస్తూ వారి జట్టు విజయానికి కారకుడైన చరణ్ కు ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో క్రికెట్ సామాగ్రిని కొనుక్కునే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పెబ్బేరు పట్టణానికి చెందిన శ్రీదేవి టీచర్ చరణ్ ప్రతిభను గుర్తించి ఆర్థికంగా అండగా ఉండాలని చెప్పి టీచర్ శ్రీదేవి 15000/- రూపాయల గల క్రికెట్ కిట్టును అందించడం జరిగింది. ఈ కార్యకర్తలంలో శంకర్ క్రికెట్ అకాడమీ టీమ్, కోచ్ జంపల్లి శంకర్, జంపల్లి మనోహర్, టీచర్ శ్రీదేవి, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,**

**-ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,**

సత్తుపల్లి, సెప్టెంబర్ 25, (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు, రైతు సోదరులు ఇటీవల ముత్తగూడెం సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద గురువారం సర్వీస్ రోడ్ కోసం రైతులు నిరసన తెలుపగా రైతుల విజ్ఞప్తి మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ తో కలిసి స్వయంగా సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయకట్టు రైతుల సమస్యలు తెలుసుకున్నారు. రైతుల సమస్యలు సాధ్యమైనంత త్వరగ పరిష్కరిస్తాము అని రైతు సోదరుల కు తెలిపారు. ఈ కార్యక్రమం లో



వైరా శాసనసభ్యులు, ఖమ్మం జిల్లా కలెక్టర్, కల్లూరు సబ్ కలెక్టర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు,సత్తుపల్లి నియోజకవర్గం రైతు సోదరులు,కల్లూరు ఎఎంసి



చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్,ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసము మరియు శ్రీ మంతాల వేడుక



ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26:

ఏన్కూర్ మండలంలోని పోషణ మాసం సందర్భంగా తిమ్మారావుపేట సెక్టార్ పరిధిలో శుక్రవారం నాడు బి ఆర్ పురం నాలుగు అంగన్వాడి కేంద్రాల పరిధిలో అక్షరాభ్యాసము మరియు శ్రీ మంతాల ప్రోగ్రాం నిర్వహించినైనది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు గ్రామంలోని తల్లులు అందరూ హాజరైనారు పెరటి తోట పెంపకం మనకు ఎంతో ఆరోగ్యానికి మేలు చేస్తాయి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆకుకూరలు గురించి వివరించనైనది మరియు చిరుధాన్యాల మొలకెత్తినవి తినడం వల్ల ఐరన్ ఎక్కువగా వివరించనైనది గర్భిణీ నమోదైనప్పటినుండి ఐరన్ మాత్రలు 180 వేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు వివరించనైనది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం బక్కమ్మ, అంగన్వాడి టీచర్ బి సుజాత, వి శోభనకుమారి, జి హైమావతి ఎస్ వెంకటలక్ష్మి బి ఆంధ్రవాణి,ఆయా జ్యోతి పద్మ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు పండుగ పూట అప్రమత్తంగా ఉండాలి..

**-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26:



వీణవంక మండలంలోని 26 గ్రామాలకు చెందిన ప్రజలందరూ బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఊళ్ళలోకి వెళ్లే వారు తమ ఇండ్లకు తాళాలు వేసుకొని, వెళ్ళాలని, ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని,అలాగే పండుగ సందర్భంగా గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కలిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, పండుగ సెలవుల సందర్భంగా బతుకమ్మ వద్ద యువకులు బైకుల తో తిరుగుతూ, ఆటంకాలు కలిగించవద్దని, ముఖ్యంగా మైనర్లకు తల్లితండ్రులు బైక్ లు ఇవ్వకూడదని, మానేరు పరివాహ ప్రాంతం లో నీరు ఎక్కువగా వస్తోందని, తమ పిల్లలను ఈత కు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మండల ప్రజలకు ఎస్సై విజ్ఞప్తి చేశారు. అలాగే వీణవంక మండల ప్రజలకు ఎస్సై ఆవుల తిరుపతి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన వాటర్ ఫిల్టర్లు ప్రారంభం

తెలంగాణ పత్రికా వలిగొండ మండలం సెప్టెంబర్ 26.

టేకుల సోమవారం గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం. ప్రారంభికులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ సమక్షంలో దివిస్ సౌజన్యంతో నూతన వాటర్ ఫిల్టర్ ను 10 లక్షల వాటర్ ఫిల్టర్ గ్రామపంచాయతీ



దగ్గర,ఏడు లక్షల వాటర్ ఫిల్టర్ పడమటోలగూడెంలో ఏర్పాటు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు. గ్రామం కాంగ్రెస్ నాయకులు జిల్లాల మల్లారెడ్డి కసూబా శ్రీనివాస్ రావు చేగురి మల్లేశం చేగురి యాదయ్య చేగూరి బాలస్వామి నారగోని రాములు నాగేష్ రెడ్డి చామల సుదర్శన్ రెడ్డి. మండల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముక్తా దేవి ఆలయంలో సామూహిక

**- కుంకుమార్చన పూజలో పాల్గొన్న సుమారు 50 మంది మహిళలు**

ముధోల్: 26సెప్టెంబర్ (తెలం గాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కొని ముక్తాదేవి (గ్రామదేవత) ఆలయంలో సుమారు 50 మంది మహిళలచే సామూహిక కుంకు మార్చన పూజలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య గణపతి, గౌరీ, కలశ, కుంకుమార్చన పూజలను నిర్వహింపజేశారు.



కుంకుమార్చన పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో చేశారు.దీంతో అమ్మవారి దయతో గ్రామస్తులందరూ



అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉంటూ పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతను వేడుకున్నారు.

# ఘనంగా వీణవంక లో సాగుతున్న దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో అతి ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం ఐదవ రోజున దుర్గామాత లలితా దేవి అవతారములో దర్శనం ఇవ్వగా, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలలో ఆలయ పురోహితులు సతీష్ కుమార ఆచార్యులు ఆధ్వర్యంలో భవాని దీక్ష స్వాములు వేణుగోపి పర్యవేక్షణలో మోటం వెంకటేష్ కుమార్,తాటికొండ శివ, ఎదులాపూర్ రమేష్, నీల సుదర్శన్, నగేష్, రాకేష్,శ్రీకర్,వీణవంక శ్రీనివాస్, మోటం నరేష్ కుమార్, దాసారపు రాధాకృష్ణ, దాసారపు రాజేందర్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



# శరన్నవ రాత్రుల్లో భాగంగా దుర్గామాత పూజల్లో పాల్గొన్న

**-బి.ఆర్.ఎస్.మాజీ ఎమ్మెల్యే దాసరి**



పెద్దపల్లి,నియోజకవర్గం సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి. విజయ దశమి, దసరా లాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ రైతు సమన్వైన సమితి అధ్యక్షుడు సుద్దాల మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒజ్జ సంపత్, శ్రీనివాసరావు,బి.ఆర్.ఎస్. నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్‌లో రోస్టర్ క్రమం పాటించాలి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో పత్రికా విలేకర్ల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మండల అధ్యక్షుడు అమర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ కేటాయింపులో రోస్టర్ పాయింట్ క్రమాన్ని ఖచ్చితంగా పాటించాలి అని హెచ్చరించారు. ఈ సందర్భంగా అమర్, మాట్లాడుతూ ఎంచుకున్న రీతిలో ఎస్ సి, ఎస్ టి స్థానాలను రిజర్వ్ చేయకపోతే, బీఎస్పీ న్యాయపరంగా పోరాటం చేస్తుందని ముందస్తు హెచ్చరిక ఇచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొడవర్తి రామారావు మృతి

**- మాజీ ఎంపీ నామ సంతాపం**



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రముఖ వ్యాపారవేత్త, ఖమ్మం మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి ధర్మపత్ని గౌరమ్మ కాలం చేసి ఆరు నెలలు గడవకముందే రామారావు కూడా మృతి చెందడం ఇటు ఖమ్మం వ్యాపార రంగం తో పాటు వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపార, సేవారంగాల్లో చేసిన కృషిని కొనియాడుతూ, అనేక దశాబ్దాలుగా వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసి అందరితో కలివిడిగా మెలిగారని గుర్తుచేశారు. రామారావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కాపు సంఘం స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీగా తల్లాడ మండల వాసి..



తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26

మున్నూరు కాపు సంఘం పటేల్స్ తెలంగాణ స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవింద శ్రీను ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య తెలిపారు. మున్నూరు కాపు సంఘం స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీగా మండలానికి చెందినగోవింద శ్రీను ను నియమించడం పట్ల తల్లాడ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు కేతేపల్లి భాస్కరరావు గారు, హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ దుర్గామాత స్కందమాత అవతారంలో దర్శనం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ దంపతులు**



ఆత్మకూరు సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీదుర్గామాత శుక్రవారం స్కందమాత అవతారంలో దర్శనమిచ్చారు. కాగా పురోహితులు శ్రీ ఆరుట్ల మాధవాచార్యుల మంత్రోచ్చారణల మధ్య బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాంతం భక్తులు పూజలో నిమగ్నమయ్యారు. అనంతరం భక్తులకు రవీందర్ దంపతులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గడ్డం విజయ్ కుమార్ దంపతులు, నరసింహ స్వామి దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఐలమ్మ జయంతి ఉత్సవాలు

సంగారెడ్డి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......



సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎస్పీ పరతోష్ పంకాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం పోరాట యోధురాలుగా నిలిచారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ప్రజలు ఐలమ్మ లాంటి వీరవానితులు కావాలని అలాంటప్పుడు దేశం బాగుపడుతుందని ఆయన తెలిపారు. మహిళల్లో చైతన్యం ఇచ్చినటువంటి వీరవనిత ఐలమ్మ కాబట్టి ఆమెను గర్వించదగ్గ విషయంలో మనమందరం స్మరించుకోవాలి అని తెలిపారు.

## చినుకు పడిందంటే..... చిక్కుకునట్టే...!?

దుబ్బాక, సెప్టెంబర్26(తెలంగాణ పత్రిక):



దుబ్బాకలో పట్టణ పరిధిలోని సమీకృత కార్యాలయానికి వెళ్ళాలంటే బురదలో కాలు పడాల్సిందే....లేదంటే వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. వర్షాలు కురవడంతో అయా కార్యాలయాలకు పనుల నిమిత్తం ప్రజలు, వాహనదారులు వెళ్ళాలంటే బురదలో కాలు పడాల్సిందే, వాహనాలు ఆగాల్సిందే అన్నట్లు ఉంది. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయానికి వెళ్ళాలంటే దాదాపు 200 నుండి 300 వందల మీటర్ల వరకు మట్టి, బురదతో కూడిన రోడ్డు ఉంటుంది. ఈ రోడ్డు పక్కనే దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మెదక్ ఎంపి రఘునందన్ రావు ఇల్లు ఉంటుంది. దీనిపై స్థానిక ఎంపి, ఎమ్మెల్యే, స్పందించి రోడ్డు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫాసిజం ముసుగులో భారత ప్రభుత్వం ముందుకు దూసుకు పోతుంది

**-తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య-**
**-దేశ భావిషత్తు మార్చేది యువకులే న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య -**
**-విజయవంతంగా ముగిసిన పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు -**

కోదాడ బీ సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక)




కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండోవ రోజు జరిగిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులో మతం ఫాసిజం అనే అంశంపై తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలాయిస్తుంది అని ఇటువంటి అమెరికాకి భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వాగతం పలుకుతున్నారు. భారత ప్రభుత్వం సిగ్గుపడాల్సిన పరిస్థితి వచ్చిందని, ఒక పక్క రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నా, పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నా, గాజా నగరాన్ని స్మశానం చేసినా నోరు విప్పని మోడీ సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనవిధానంకి భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారని, పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదుల పైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారని దేశంలో ఆవు పెడికి ఇచ్చిన విలువ చిన్న పిల్లలకు పౌష్టికహారానికి నిధులు కల్పించటం లేదని రోజుకి 131 మంది ఆకలి పోరాటంలో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటిస్తున్న వారిని పట్టించుకోకుండా ట్రంపుకి స్వాగతం పలకడం సిగ్గుచేటుగా ఉన్నదని ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున మరో పోరాటానికి యువకులు సిద్ధం కావాలని యువకులకు పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువకులను మోసం చేశారని దాదాపు 11 సంవత్సరాలు అధికారం చేపట్టి 22 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి కానీ ఇవ్వకుండా యువకులను మతం పేరుతోనే వివిధ పథకాల పేరుతోనే తప్పు దోవా పట్టించారని వారు అన్నారు. రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట మార్చారుఅని, ఉద్యోగ భృతి, ఉద్యోగ కేలండర్ ప్రకటించకుండా కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నాయని పాలకుల విధానాలు మాత్రం మార్చుకోలేదని వారు అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మాదకదుర్గాలు విపరీతంగా రాజ్యమేలుతున్నాయని రోజు రోజుకు బెల్ట్ షాపులు ఎక్కువై వాటిని నియంత్రించాల్సిన పాలకులు వైన్స్ టెండర్ల పేరుతో రాష్ట్రం లో వైన్స్ షాపులకు టెండర్లు 2 సంవత్సరాలకు ఒకసారి తూచా తప్పకుండా పిలుస్తుందని విపరీతంగా వైన్స్ షాపులు పెంచి యువకులు, ప్రజలను చెడు వ్యసనాలకు బానిసలుగా చేస్తుంది అని ఇటువంటి తరుణం లో యువజన సంగం గా పోరాటాలు చెయ్యాలని యువకులను ఉత్తేజపరిచే విదంగా మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలని భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. యువకులు రాజకీయంగా చైతన్యవంతులై సమాజంలో జరుగుతున్న అసమానతలపై, దోపిడీలపై ఉద్యమించాలని దోపిడి, అవినీతి లేని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల గొర్రెపాటి రమేష్, వనమాల సత్యం, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన

**-అమ్మగూడెం గ్రామంలో రూ.4 కోట్ల బీటీ రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అమ్మగూడెం గ్రామంలో శనివారం నాడు అభివృద్ధి వాతావరణం నెలకొంది. గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన రూ.4 కోట్ల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. దయాకర్ రెడ్డి ప్రసం ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ -పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు దూసుకుపోతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఆర్థిక, సామాజిక భద్రతను కల్పిస్తున్నాయని, ఇలాంటి పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వివరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి, అభివృద్ధి కొనసాగేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, నంబూరి రామారావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అడపాల రామారావు, రాయపూడి నవీన్, గుండా బ్రహ్మం, చిట్టెంచెట్టి వెంకటేష్, తేజావాత్ భాస్కర్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అభివృద్ధి పట్ల ప్రజల్లో సంతోషం గ్రామస్థులు మాట్లాడుతూ – అమ్మగూడెం గ్రామానికి కొత్త రహదారి నిర్మాణం జరగడం ద్వారా రాకపోకలు సులభతరం అవుతాయని, పంటల రవాణాకు సౌలభ్యం కలుగుతుందని, అభివృద్ధి మరింతగా సాధ్యమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## అల్ఫోర్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26




జగిత్యాల పట్టణ కేంద్రంలోని పురానిపేట,బ్రాహ్మణవాడలో గల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ పండుగ ఉత్సవాలు.బతుకమ్మ పండుగను చాలా గొప్పగా వేడుకగా ఆనందోత్సవాల మధ్య కోలాహాలంతో నిర్వహించుకుంటారని ఈ పండుగకు ప్రత్యేకత ఉన్నదని జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ పండుగ ఉత్సవాలను ఉద్దేశించి కళాశాల నిర్వాహకులు తెలియజేశారు.ప్రారంభానికి ముందు ప్రాంగణంలో విద్యార్థులచే ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పండుగలను చాలా వైభవంగా వేడుకగా నిర్వహించడం గొప్ప విషయమని వారి విద్యా విధానం,పండుగల సంస్కృతి సాంప్రదాయాల పట్ల వారు ప్రదర్శిస్తున్న ఆసక్తి చాలా ఆదర్శనీయమని, సాంప్రదాయాలను పాటిస్తూ పండుగలను నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను చాలా గొప్పగా వేడుకగా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. అందులో భాగంగానే నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు నృత్యాలు అబ్బురపరిచాయి ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టుబుత్కూర్ దుర్గా మాతా వద్ద కుంకుమ పూజ

గంగాధర సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):



గంగాధర మండల కేంద్రలోని గట్టుబుత్కూర్ దేవి భక్త బృందం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణంలో పవిత్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. అనంతరం దేవి భక్త బృందం వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి గ్రామములోని బస్ స్టాండ్ వద్ద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నామని భక్తుల కోరికలు తీరస్తూ అమ్మవారి గ్రామాన్ని తన చల్లని చూపుతో కాపాడుతుంది అని పేర్కొన్నారు.

# కోటగిరిలో ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

**-మండల అధ్యక్షులుప్యాట్ల పెంటయ్య ఆధ్వర్యంలో.....**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.

కోటగిరి ఉమ్మడి మండలంలోని చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఉమ్మడి మండలాల రజక సంఘం అధ్యక్షులు ప్యాట్ల పెంటయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా వివిధ గ్రామాలలో ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేస్తూ నివాళులు అర్పించారు. ఉమ్మడి మండల కేంద్రమైన కోటగిరిలో చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి వివిధ పార్టీల నాయకులు పూలమాల వేస్తూ నివాళులు అర్పించారు. ఈ జయంతిలో టిఆర్ఎస్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా మండల టిఆర్ఎస్ నాయకుడు



తెల్ల రవికుమార్ మాట్లాడుతూ..... చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు రజక సంఘం సోదరులు అందరు కృషి చేయాలన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ముందుకు సాగాలని కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రతి రజక సోదరులు సోదరీమణులు ఆమె అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల సర్పంచ్ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ లక్ష్మణ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తేల రవికుమార్



మండల రజక సంఘం అధ్యక్షులు ప్యాట్ల పెంటయ్య ఉపాధ్యక్షులు లాలు రజక సంఘం సభ్యులు నారాయణ ఆంజనేయులు రమేష్ రాజారాం కాశీరాం రాములు శ్రీను సత్యనారాయణ బాలయ్య గజేందర్ నాగరాజు శివకుమార్ వివిధ గ్రామాల రజక సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పల్ల వెంక రెడ్డికు శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం.

రాజేంద్ర నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26.తెలంగాణ పత్రిక.



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. జాతీయ మహాసభలు చండీగర్ లో. 21 నుండి 25 వరకు జరిగిన మహాసభలలో. జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక అయిన. కామ్రేడ్ పళ్ళ వెంక రెడ్డి కి శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు, మహ సభలలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గా కామ్రేడ్ పాలమాకుల జంగయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్త పరిచారు జాతీయ మహాసభలకు హాజరైన ఎమ్మెల్సీ సత్యమన్నకు పానుగంటి పర్వతాలుకు పుస్తకాల నర్సింగ్ రావు కు కే రామస్వామికి. టి రామకృష్ణ శుభాకాంక్షలను శంషాబాద్ మండల్ కార్యదర్శి నర్రా గిరి తెలిపారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్. జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.ు

# నిర్మల్ జిల్లా... ఉత్తమ పనితీరుకు అవార్డుల పంట

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

నిర్మల్ జిల్లా గత కొన్ని రోజులుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎన్నో గొప్ప గొప్ప అవార్డులు సాధిస్తూ వస్తుంది. జిల్లా ఖ్యాతి దేశవ్యాప్తంగా విరాజిల్లుతుంది. జిల్లా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరుతో ఎంతో గొప్ప పేరు సంపాదిస్తూ, ఎన్నో అవార్డులు, రివార్డులు సొంత చేసుకుంటుంది. దీనంతటికి జిల్లా అధికారుల కార్యదీక్షనే కారణం. ముఖ్యంగా ఏడాది కాలంలో మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి. జల్ సంచాయ్ - జన భాగిధారి, పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలు, బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు జిల్లాకు దక్కడం గర్వించదగ్గ విషయం.

**జల్ సంచాయ్ - జన భాగిధారి కార్యక్రమంలో ఉత్తమ స్థానం లో నిలిచిన నిర్మల్ జిల్లా.**

భూగర్భ జలాల సంరక్షణలో భాగంగా చేపట్టిన జల్ సంచాయ్ - జన భాగిధారి కార్యక్రమంలో భాగంగా తీసుకున్న చర్యలకు గాను నిర్మల్ జిల్లా దేశవ్యాప్తంగా అపార ఖ్యాతి గడించింది. వర్షపు నీటి సంరక్షణ, మెరుగైన ప్రజల భాగస్వామ్యంలో భాగంగా నిర్దేశించిన అన్ని పనులు పకడ్బందీగా పూర్తిచేసినందుకు గాను కేటగిరి - 2 లో జిల్లాకు జాతీయ స్థాయిలోనే రెండో ర్యాంకు సాధించి, కోటి రూపాయల నగదు బహుమతి సొంతం చేసుకుంది. ఇది జిల్లాకు ఎంతో గర్వకారణం. ఈ కార్యక్రమం ప్రతిపాదించిన నాటినుంచి అధికారులు ప్రజల భాగస్వామ్యంతో పనిచేశారు. జల సంరక్షణలో భాగంగా చెరువులు, వాగులు, వానజలాల హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, చెక్డ్యాంల నిర్మాణం, వాటికి మరమ్మత్తులు చేపట్టి, భూగర్భజలాలను సంరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాలన్నీ దేశవ్యాప్తంగా ఉన్నతాధికారుల మెప్పు పొందాయి. ఈ కార్యక్రమాలలో ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడంతో ఈ విజయం సొంతమైంది. దేశ వ్యాప్తంగా నిర్మల్ జిల్లా రెండో ర్యాంకులో నిలవడం ఎంతో గొప్ప విషయం. ఇది అధికారుల కృషి, నిబద్ధతకు, ప్రజల భాగస్వామ్యానికి కొలమానం.

**పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ విజయంతో పెరిగిన జిల్లా ఖ్యాతి.**

ఇటీవలి నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా పెంబి బ్లాకు జాతీయస్థాయిలోనే నాలుగవ స్థానంలో నిలిచినందుకు కాంస్య పతకం లభించింది. దీంతో జిల్లా పేరు మరొక్కసారి దేశవ్యాప్తంగా ఖ్యాతిని గడిచింది. నీతి అయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోనే



అత్యంత వెనుకబడిన 500 మండలాలను ఎంపిక చేసింది. జిల్లాలోని పెంబి బ్లాకు ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఒక బ్లాకు గా ఎంపికైంది. ప్రభుత్వం ఈ బ్లాకుల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ఎంపిక కాబడిన పెంబి బ్లాకులో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సూచనలతో అధికారులంతా ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికై కృషి చేశారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా. మూడు నెలల పాటు అభివృద్ధి కార్యక్రమాలు యజ్ఞంలా నిర్వహించారు. వ్యవసాయ, వైద్య, విద్యా, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, తదితర శాఖల అధికారులు త్రైమాసిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం విషయాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. మధుమేహం, రక్తపోటు, పోషక లోపాల నివారణ అంశాల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఆరు సూచికలలో భాగంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమ అమలుకు ముందు, తర్వాత చూసుకుంటే గుణాత్మక మార్పులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో చేపట్టిన కృషికి గాను, జాతీయస్థాయిలోనే మెరుగైన ఫలితాలను సాధించి నాలుగవ స్థానంలో నిలిచింది. ఇందుకుగాను కాంస్య పతకం లభించింది. ఇప్పుడు ఈ పెంబి మండలం ఆకాంక్షిత మండలం నుంచి మార్గదర్శక మండలంగా మారింది. పెంబి బ్లాకు జాతీయ స్థాయిలోనే నాలుగవ స్థానంలో నిలిచింది.

**ఉత్తమ పర్యాటక ప్రాంతంగా నిలిచిన నిర్మల్.**

ఉత్తమ హస్తకళల విభాగంలో బెస్ట్ టూరిజం విలేజ్ గా నిర్మల్ జిల్లా నిలిచింది. 27 సెప్టెంబర్, 2024 న, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో పర్యాటక రంగానికి సంబంధించి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కొయ్య బొమ్మల పునరుజ్జీవనానికి, హస్తకళలు కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలకు గాను బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డు లభించింది. ఈ అవార్డులు, రివార్డులే కాకుండా, రాష్ట్రస్థాయిలోనూ పలు శాఖల పనితీరులో నిర్మల్ జిల్లా ఉత్తమ స్థానంలో నిలుస్తూ వచ్చింది. ఈ ఫలితాలన్నీ అధికారుల కృషికి, నిదర్శనం. ఈ ఉత్తమ ఫలితాలు భవిష్యత్తులో వివిధ శాఖల్లో చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి ఎంతగానో స్ఫూర్తిని నింపుతున్నాయి.

**అవార్డులు జిల్లాకు గర్వకారణం.**

"గడిచిన ఏడాది కాలంలోనే జిల్లాలోని వివిధ శాఖల్లో చేపట్టిన పనులకు మూడు రంగాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు లభించాయి. ఇది జిల్లా అధికారుల కృషి, నిబద్ధతకు నిదర్శనం. జిల్లా చరిత్రలో మైలురాయి. పలు రంగాల్లో ఎన్నో విజయాలు సాధించేలా ప్రోత్సహించిన జిల్లా పూర్వపు ఇన్ చార్జి మంత్రి సీతక్క, ప్రస్తుత జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు లకు ధన్యవాదాలు. వీరి ప్రోత్సాహం మరువలేనిది. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అందరూ కలసి నీటి సంరక్షణలో చేసిన కృషికి గాను జల్ సంచయ్ - జన భాగిధారి కార్యక్రమంలో జాతీయ స్థాయిలో రెండో ర్యాంక్ లభించింది. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం. కొద్దిరోజుల క్రితమే నీతి ఆయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో చేపట్టిన పనులకు గాను జాతీయస్థాయిలోనే నాల్గవ స్థానం లభించింది. కాంస్య పథకం రావడం గొప్ప విషయం. ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో చేపట్టిన పనుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. కొయ్య బొమ్మల పరిరక్షణలో భాగంగా చేపట్టిన చర్యలకు గాను, నిర్మల్ జిల్లా బెస్ట్ టూరిజం విలేజ్ అవార్డును సొంతం చేసుకుంది. ఇలా ఎన్నో అవార్డులు, రివార్డులు జిల్లాకు లభించడం సంతోషకరమైన విషయం. రాబోయే రోజుల్లో మరిన్ని రంగాల్లో జాతీయస్థాయిలో అగ్రస్థానం సాధించేలా కృషి చేస్తాం. ప్రజలందరినీ అన్ని కార్యక్రమాల్లో విస్తృతంగా భాగస్వామ్యం చేస్తాము. ప్రజలకు, అధికారులందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు, శుభాకాంక్షలు." అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు లింగంపెల్లి రవీందర్ మాట్లాడుతూ, , సాయుధ రైతుగా కష్టసాధ్యమైన పరిస్థితుల్లోనూ రైతుల హక్కుల కోసం పోరాటం చేసి సామాజిక న్యాయం కోసం తన జీవితం అర్పించిందని పేర్కొన్నారు. ఆమె ధైర్యం, త్యాగం ప్రతి తరం రజకులకి స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో , దుర్శెట్టి బాలయ్య, బొల్లారం పర్శరాములు,సిరికొండ దేవయ్య , బాలపోచయ్య, రాజు, పర్శరామ్,వినయ్, భాస్కర్, లింగం, శ్రీనివాస్, బాలరాజు, కిట్టు,నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారుద.

# దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఘనంగా కుంకుమపూజ

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని దుర్గాదేవి మండపంలో శుక్రవారం శ్రీ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. అమ్మవారు మండపం వద్ద కుంకుమపూజ ఘనంగా నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదం పంపిణీ జరిగింది. దుర్గాదేవి కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొనడం వలన కార్యక్రమం శోభాయమానంగా, విజయవంతంగా ముగిసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురోహితుడు పులికాంత మహేశ్వర్, కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. .

# దుర్గమ్మ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని కిష్టారం ఓసి లో శుక్రవారం జరిగిన దుర్గమ్మ పూజా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సింగరేణి ఉద్యోగులు, కార్మికులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి జిఎమ్ తో, పిఓ తో మరియు సింగరేణి ఉద్యోగులు, కార్మికులతో కలిసి దుర్గమ్మ నవరాత్రులు సందర్బంగా పూజా కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసద కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. అనంతరం అందరికి ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సింగరేణి జిఎమ్, సింగరేణి పీఓ లు, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సింగరేణి ఉద్యగులు, కార్మికులు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# సమాజ సేవే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి గ్రామంలోని సామాన్య నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంలో, 1925లో స్థాపితమైన ఆర్ఎస్ఎస్ 2025లో 100వ వార్షికోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. శతజయంతి ఉత్సవాల్లో జనజాగరణ, హిందూ, యువకుల మరియు ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు జరగనున్నాయని, కార్యకర్తలను క్రమశిక్షణ, త్యాగం, పట్టుదలతో నిర్మించడమే లక్ష్యమని చెప్పారు., సమాజంలో కుల, మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం, గో ఆధారిత వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ విలువల పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తాటికొండ అంజయ్య, తాటి పెల్లి మహేష్, కాసుపాక కిషన్, బొల్లం



ధనుంజయ, బాలనాగచారి, పల్లె లక్ష్మణ్, కాసం మహేష్, సింగిరెడ్డి రమణారెడ్డి, కుంభం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూర్ విడిసి కమిటీ ఎన్నిక



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.

పోతంగల్ మండల పరిధిలోని కల్లూర్ b గ్రామంలో గ్రామ అభివృద్ధి కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న 18 కులాలు అందరూ కలిసి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా పాశపు బాలకృష్ణ,, ఉపాధ్యక్షులుగా.. జి. శ్రవణ్ , సెక్రెటరీగా బి. గోపాల్ ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను మూడు సంవత్సరలకు ఒకసారి ఎన్నుకోవడం జరుగుతుంది గ్రామస్తులు తెలిపారు. నూతన అధ్యక్షులు పాశం బాలకృష్ణ మాట్లాడుతూ...... గతంలో గ్రామ అభివృద్ధికీ తోడ్పాడిన గ్రామపెద్దల సలహాలు సూచనలు తీసుకోని గ్రామ అభివృద్ధికీ తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.....

## డీజిల్ పెట్రోల్ పై కేంద్రం జీఎస్టీ తగ్గించాలి

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక).



కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలునిత్యముఉపయోగిస్తున్న డీజిల్ పెట్రోల్ పై జీఎస్టీ ని వెంటనే తగ్గించాలని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఒక ప్రకటన లో కోరారు.గతంలో అనేక వస్తువుల మీద జీఎస్టీ పెంచి నా కేంద్ర ప్రభుత్వం తాజాగా కొన్ని వాటిపై జీఎస్టీ తగ్గించామని సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని భావించిన నిత్యం పేద ప్రజలు ఉపయోగించి డీజిల్ పెట్రోల్ పై జీఎస్టీని తగ్గించి, వ్యవసాయ రంగానికి చిన్నచిన్న కుటీర పరిశ్రమలకు మేలు చేసే విధంగా చూడాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రజల నుండి వ్యతిరేక తప్పదని మోడీ ప్రధానమంత్రి పదవి నుండి తొలగించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వారన్నారు.దేశంలో ఎక్కువ శాతం ఉన్న పేద ప్రజలు జివిస్టి రూపాన కేంద్ర ప్రభుత్వానికి చెల్లించిన మొత్తం ధనికుల పన్నులు మాఫీ చేయడానికి ఉపయోగించినారు.నిత్యం రెక్కాడితే డొక్కాడని పేద ప్రజల పట్ల ఎలాంటి సంస్కరణలు తేలేని చేతగాని ప్రధానమంత్రి తక్షణమే పదవి నుండి వైదొలగాలని వారు డిమాండ్ చేశారు.

## శ్రీ భవాని సేన యూత్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తెలంగాణ పత్రిక అనపర్తి జిల్లా సెప్టెంబర్ 26:





పెబ్బేరు పట్టణ కేంద్రం శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ భవాని సేన యూత్ ఆధ్వర్యంలో 5వ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణ సందర్భంగా (మాదక ద్రవ్యాల) డ్రగ్స్ పై పెబ్బేరు పట్టణ కేంద్రంలోని శ్రీ భవాని సేన యూత్ చిన్న చౌడేశ్వరి ఆలయం (11వ వార్డు)లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్ ఐ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్ చైర్మన్ కర్రె స్వామి, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ యువకులు, స్థానిక నాయకులు ప్రజలు, మాదాకద్రవ్యాల (డ్రగ్స్) పై విద్యార్థులకు అహగాన కల్పించటం ఎంతో ముఖ్యమని అందుకు యువకులు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పిడుగు పడి పాడి గేదే మృతి

దేవరుప్పుల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):



మండలంలోని నీర్మాల గ్రామంలో శుక్రవారం ఉదయం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో ఉదయం 7:30 గంటలకు నీర్మాల గ్రామానికి చెందిన సుదగాని యాదగిరి గౌడ్ పాడి గేదెపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. పాడిగేది మృతి చెందడంతో యాదగిరి తీవ్రంగా నష్ట పోయాడు. పాడి గేదే ధర సుమారు రూ .1,50,000 వరకు ఉంటుందని యాదగిరి వెల్లడించారు. పాడి గేదె మృతి చెందడంతో యాదగిరి తన ఎంతో కొంత సంపాదన కోల్పోయాడని ప్రభుత్వం ఆదుకోవాలని మండల బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్ కోరారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

-మంచాలలో ఘనంగా చాకలిఐలమ్మ జయంతి వేడుకలు

మంచాల అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):-



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంచాలలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు.ఆమె తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ చీమల జంగయ్య,అనంగల్ల యాదయ్య,మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్,నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మారగోని మాసయ్య గౌడ్,మార సురేష్,అంతటి రాజు గౌడ్,చెరుకు నర్సింహా,అశ్వల బాలరాజు,శ్రీనివాస్ నాయక్,పాండాల శ్రీనివాస్,మొగిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడితే సహించేది లేదు ఖబర్దార్

-భౌతిక దాడులకైన మేము సిద్ధం

-బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి. వివి గౌడ్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్ల సెప్టెంబర్ 26:



పెబ్బేరు పట్టణ కేంద్రం: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన నేపథ్యంలో బీసీ వ్యతిరేకులు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవు ఖబర్దార్ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ తమాషా ప్రకారం రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు మాత్రమే అవి అందని ద్రాక్షగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ కు కొందరు వ్యతిరేకులు హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని, ఇది తమ హక్కు అని,నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతి ఘటిస్తామని హెచ్చరించారు

# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి





-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

-ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీవో దేవరాజు పేర్కొన్నారు శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ బాలుర, బాలికల పాఠశాలలలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ శిక్షణ కు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు సూర్య నారాయణ, మధు సుధన్, రాజేష్ కుమార్,రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ ,సతీష్, మహేందర్ , మధు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర రూపలో ఏడుపాయలకు బయలుదేరిన స్వాములు...

కొల్చారం, సెప్టెంబర్ 25(తెలంగాణ పత్రిక కొల్చారం):-





మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో శ్రీ వన వన దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం రోజు ఐదవ రోజు లో భాగంగా మహాలక్ష్మి రూపంలో దేవి అవతరించారు అమ్మవారు ఉత్సవాల్లో భాగంగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందినటువంటి స్వాములు ఏడుపాయల్లో పుణ్యక్షేత్రమైనటువంటి వనదుర్గ భవాని దర్శించుకోవడానికి పాదయాత్ర రూపంలో సుమారు 15 మంది స్వాములు పాదయాత్ర నిర్వహించారు స్వాములు మాట్లాడుతూ దుర్గమ్మ సన్నిధిలో స్వామి మాల దక్కడం మాకు చాలా అదృష్టమంటూ తెలిపారు అలాగే పాదయాత్ర చేయడంతో ఎంతో పుణ్యం అని తెలిపారు దుర్గ మాత ఎల్లప్పుడ ప్రజలందరినీ చల్లగా దీవించాలని పాడిపంటలు పశువులు చల్లగా వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు ఏడుపాయల్లో వన దుర్గ మాత ఆలయంలో స్వాములు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాగరాజు స్వామి రాఖీ స్వామి వినయ్ స్వామి నరేందర్ స్వామి కిరణ్ స్వామి మనోజ్ స్వామి బాబీ స్వామి దుర్గాప్రసాద్ వెంకటేశం నాని శ్రావణ్ నితి చిట్టి చైతన్య సత్తి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం మంజూరుకు క్రీడా మంత్రి హామీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26:



మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్రీడలు, యువజన శాఖామాత్యులు వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో నియోజకవర్గంలో క్రీడాభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటుతోపాటు ఫిషరీస్ రీప్రొడక్టివ్ సెంటర్, సెట్ విన్ ట్రైనింగ్ సెంటర్ మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరగా, మంత్రి శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నియోజకవర్గంలో క్రీడలకు సంబంధించి సదుపాయాల కల్పన, క్రీడా సామాగ్రి సమకూర్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం ప్రకటిస్తూ మంత్రి వాకిటి శ్రీహరి కి మానకొండూర్ నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

**ఐచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : కొత్తగూడెంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా నివాళులు అర్పించారు.ఎస్పీ తో పాటు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,రవి,లాల్ బాబు,కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం సర్వ సభ్య సమావేశం

**-పాలక వర్గం కాలపరిమితిని పొడిగించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు సభ్యుల ధన్యవాదాలు.**
**-గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి..**
**-రైతులు ఆర్థిక అభివృద్ధి సాదించాలి..**
**-సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి..**

చిగురుమామిడి,సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):

చిగురుమామిడి మండల సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ సింగిల్విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. మహా జన సభలో సంఘం కార్యనిర్వహణ అధికారి కాటం నరసయ్య అర్ధ వార్షిక నివేదికను సభకు వివరించారు దానికి సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్



మాట్లాడుతూ సంఘం పరిధిలో సభ్యులకు 10 కోట్ల 18 లక్షల 37వేల రూపాయలను క్రాప్ లోన్ 3 కోట్ల 35 లక్షల 49 వేల రూపాయల దీర్ఘకాలిక కర్షక మిత్ర లోన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.అర్హులైన సభ్యులందరు సంస్థలో లోన్ తీసుకొని వారు ఆర్థిక అభివృద్ధి చెందుతూ,సంస్థ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.గత యాసంగి సీజన్లో సంఘ పరిధిలోని 8 గ్రామాలలో మొత్తం 1 లక్ష 33 వేయిల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.చిగురుమామిడి మండల పరిధిలో స్థలం కేటాయించి గోదాం నిర్మాణానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేసారు. చిగురుమామిడి,ఇందుర్తి, రేకొండ సెంటర్ ల ద్వారా రైతులకు ఎరువులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు కరివేద మహేందర్ రెడ్డి,తాళ్ళపెల్లి తిరుపతి, కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్,చాడ శ్రీధర్ రెడ్డి,పేరాల లక్ష్మీ, బండి లక్ష్మి, సంఘ సెక్రెటరీ కాటం నర్సయ్య,సంఘ సిబ్బంది శ్రీనివాస్,కుమారస్వామి, లింగయ్య,పవన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-కోదాడ డివిజన్ షీ టీమ్స్ ఎస్సై మల్లేష్ -**

కోదాడ : సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశానుసారం కోదాడ డిఎస్పీ. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ డివిజన్ షీ టీం పటిష్టంగా పనిచేస్తుందని ఎస్సై మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలు, కళాశాలలు, నిర్మానుష ప్రాంతాలలో షీ టీం బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయని తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలు మరియు ఖమ్మం రోడ్డులో నిఘా ఉంచాము. అనవసరంగా రోడ్ల వెంట తిరుగుతున్న




యువకులకు సత్ప్రవర్తన పట్ల, బాధ్యత పట్ల, ఉన్నత చదువుల పట్ల అవగాహన కల్పించడం జరిగినది. కోదాడ పట్టణంలో ముగ్గురు యువకులను షీ టీమ్స్ బృందం అదుపులోకి తీసుకొని వారిని షీ టీం కార్యాలయం నందు హెచ్చరించడం జరిగింది. ఎవరైనా ఆకతాయి పనులకు పాల్పడుతూ మహిళల, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లేష్ హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల నడవడిక పట్ల శ్రద్ధ వహించాలని ఆవరగా తిరిగితే అలాంటి వారిని మందలించి మంచి మార్గంలో నడిచేలా చూడాలని తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ కోరారు.

# ఎమ్మెల్యే రేవూరి సహకారంతో మహిళా సంఘాలకు 10 పాల డైరీ సొసైటీలు

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

నేషనల్ రూరల్ లైలీవుడ్ మిషన్ నుండి నేషినల్ రిసోర్స్ పర్సంన్స్,ఎన్.డి.డి.బి. డాక్టర్. జయవర్ధన్ న్యూఢిల్లీ డాక్టర్ . సిజియో న్యూఢిల్లీ సేర్ప్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ నుండి డాక్టర్. సతీష్ డాక్టర్. నరసింహ వెటర్నరి అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఏపీవో) ఖమ్మం మరియాపురం ఊకల్ గ్రామాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారం, కలెక్టర్ సత్యశారదా , డిఆర్ డిఓ రామ్ రెడ్డి, అదనపు డిఆర్ డిఓ రేణుకా దేవి, సహకారంతో గీసుగొండ మండలంలో పది సొసైటీలు పాల డైరీ ఏర్పాటు చేయడం జరిగింది.పరకాల ఇందిరా మహిళా డైరి నుండి మహిళా సంఘాలు (డ్రైరి) పాల వివరాలు,గేదెలు,ఆవులు, పశు సంపద, జంతువుల





సంరక్షణ,షెడ్డు నిర్మాణము,దాణా వివరాలు, పరిశుభ్రత, పశువుల వైద్యం, పచ్చి గడ్డి, ఎండు గడ్డి , పాలు, పెరుగు, నెయ్యి, వెన్న, పన్నీరు, పాలు పోసే కుటుంబాలు, పశువుల జనాభా, మొత్తం గ్రామంలో లీటర్ల పాల సేకరణ, మార్కెటింగ్ ఛానెల్ లు,ప్రైవేట్ విక్రేతలు, సొంత అమ్మకం, డెయిరీ మొదలైనవి గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వరలక్ష్మి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు (ఏపియం) శ్రీనివాస్, ఈశ్వరయ్య,కమ్యూనిటీ కోఆర్డినేటర్(సిసి)బొజ్జ సురేశ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి సరిత, విఓ అధ్యక్షులు నవ్య,రజిత, పాల డైరి సొసైటి అధ్యక్షురాలు లలిత,కవిత,వివో ఏలు చిలువేరు జయలత, బిట్ల స్వాతి మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజనుల పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ

**-చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26:

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. “చాకలి ఐలమ్మ పోరాటం భూమి కోసమే కాదు. నిజాం పాలనలో మహిళలు, రైతులు, బహుజనులు ఎదుర్కొన్న అంతులేని వివక్షను ఎదురించిన వీరనారి. తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాటాల స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ” అని అభివర్ణించారు. “అరెస్టులు, జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ నిజాం బానిసత్వానికి తలొగ్గకుండా సాగుచేసిన భూమిపై హక్కుల కోసం రైతులతో కలిసి ముందుండి పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని




జరుపుకోవడమంటే తెలంగాణ రైతాంగ, బహుజనుల, మహిళల ఆత్మగౌరవ పోరాటాన్ని భావి తరాలకు తెలియజేయడమేనని ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# భూమికోసం,భుక్తి కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ

**-టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివ కుమార్**



తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):-

భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివ కుమార్ అన్నారు.శుక్రవారం చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్,కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అన్నారు.భూమికోసం,భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత అని కొనియాడారు.ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ,స్ఫూర్తిగా తీసుకోవాలని,ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాదుగుల జంగయ్య,బంగారు బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడితే రేషన్ కార్డు రద్దు -తాసిల్దార్ ముప్పు కృష్ణ




నల్లబెల్లి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి సెప్టెంబర్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారికి రేషన్ కార్డు రద్దు తో పాటు ప్రభుత్వ పథకాలు అందకుండా పోతాయని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పుకృష్ణ పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా నాటు సారా తయారు చేయడంతో పాటు విక్రయించడాన్ని గమనించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ ఇద్దరు వ్యక్తులను స్థానిక తాసిల్దార్ ముప్పు కృష్ణ ముందు బైండవర్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇలా నాటు సారా తయారు చేయడంతో పాటు విక్రయిస్తే అదేవిధంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారికి రేషన్ కార్డు రద్దు చేయడంతో పాటు ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు రద్దయిపోతాయని ఆయన హెచ్చరించారు. చివరి అవకాశంగా మందలిస్తూ మరో మారు ఇలాంటి చర్యలకు పాటుపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పవని హెచ్చరించారు. వీరి వెంట నర్సంపేట ఎక్సైజ్ శాఖ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని బిక్షపతి తండ్రి బత్తిని బుచ్చినరసయ్య శుక్రవారం రోజు మృతి చెందగా వారి అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## ధనలక్ష్మి అవతారంలో వాసవి మాత దర్శనం

-1,11,11,1111 రూ.లతో విశేష అలంకరణ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 26: పెబ్బేరు :

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అయిదో రోజు శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రూ.1,11,11,1111(అక్షరాల కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు రూపాయలు)లతో ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో అమ్మవారు దేదివ్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అందులోనూ ధనలక్ష్మీ అవతారం, ప్రత్యేక అలంకరణ ఉండటంతో ఆలయానికి భక్తుల తాకిడి సైతం అధకంగానే ఉంది. ఆలయ అర్చకులు దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు.

## కోతుల కొట్లాటలో కాలిన కరెంటు మీటర్లు

చిగురుమామిడి,సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):





చిగురుమామిడి మండల కేంద్రంలో కోతుల గ్రూపులు వార్డుల వారీగా కైవసం చేసుకుని దర్జాగా ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయి చిగురుమామిడి ఒకటవ వార్డులో సూరం బాల్ రెడ్డి అనే వ్యక్తిని వారం రోజుల క్రిందట కరవడంతో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకొని ఇంటిలో ఇంజక్షన్లతోపాటు మందులు వాడుతున్నాడు ఈ సంఘటన మరువకముందే శుక్రవారం తెల్లవారుజామున రెండు కోతుల గుంపుల మధ్య కొట్లాట బీభత్సంగా జరగడంతో 11/కె.వి మెయిన్ లైన్ మీద ప్రమాదవశాత్తు కోతి పడటంతో షార్ట్ సర్క్యూట్ గురై 14 కరెంటు మీటర్లు కాలిపోగా టీవీలు, ఫ్రిడ్జిలు పనిచేయకుండా పోయినట్లు సమాచారం కాగా తరచు కోతుల బారి నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిగురుమామిడి ప్రజలు ప్రభుత్వం స్పందించి వెంటనే కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

## చలో భద్రాచలం ఆదివాసి ఐక్యత ధర్మ యుద్ధ పోరాటం విజయవంతం చేయండి

-ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి



ములకలపల్లి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ఆదివాసి ఐక్యత అస్తిత్వం ధర్మ యుద్ధ పోరాటం 28న జరిగేశాంతియుత ర్యాలీ ఈనెల 28న చలోభద్రాచలం ర్యాలీ సభను విజయవంతం చేద్దాం ములకలపల్లి మండలం రాసన్న గూడెం పంచాయతీ యువకులు చలో భద్రాచలం పోస్టర్ ఆవిష్కరణ చేశారు కార్యక్రమం నీకి ఆదివాసి ప్రజానీకం అందరు కూడా తరలిరావాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి యువత మడకం వెంకటరావు వగెల సురేష్ కుమార్ మిడియం శ్రీను ఊకె శ్రీను వగ్గిల శ్రీను మడకం సింహాద్రి తదితరులు ఆవిష్కరణలొ పాల్గొన్నారు.

## గూడూరు సెక్టార్లు పోషణ మాసం కార్యక్రమం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు మట్టేవాడ సెక్టర్ సూపర్వైజర్ విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్ కళావతి హాజరైనారు. అందులో భాగంగా గూడూరు సెక్టర్ లో పోషణ మాసం కాబట్టి ఈ నెల అంతా శుక్రవారం రోజున కూరగాయల బతుకమ్మతో పాటుగా, రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మను ఆడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు 25 మంది, అదేవిధంగా అంగన్వాడీ ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో ఎబివిపి ఘన విజయం

- ఏబీవీపీ విద్యార్థుల సంఘం నలుగురు విజేతలు,
- విజేతలను ఘనంగా సన్మానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26,



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా కమ్యూనిటీ హాల్ లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎన్ ఎస్ యు ఐ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల విద్యార్థులపై విజయం సాధించిన ఎబివిపి విద్యార్థులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎబీవీపీ జాతీయ సంస్థా కార్యదర్శి శ్రీ ఆషిష్ చౌహాన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ లో విజయం సాధించి విద్యార్థుల సమస్యలు తీర్చడం లో కీలకపాత్ర పోషించనున్న మీకందరికీ అభినందనలు అంటూ వారి విజయ కీర్తిని ప్రశంసించారు. ప్రెసిడెంట్‌గా శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్‌గా దేవేంద్ర, జనరల్ సెక్రటరీగా శృతి, జాయింట్ సెక్రటరీగా సౌరబ్ శుక్ల, స్పోర్ట్స్ సెక్రటరీగా జ్వాల ప్రసాద్, కల్చరల్ సెక్రెటరీ గా వీనస్ విజయం సాధించారు. స్కూల్ స్థాయిలో కౌన్సిలర్లు, బోర్డు మెంబర్లలో విజయం సాధించి ఏబీవీపీ మెజారిటీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసింది అన్ని పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులంతా ఏకతాటిగా నిలిచి గత ఆరు సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ మరియు లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన స్టూడెంట్ యూనియన్ ఫెయిల్యూర్లను ఎండగడుతూ ఎబివిపి ని గెలిపించిన విద్యార్థులు. వామపక్ష విద్యార్థి సంఘాలు కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ తో చేతులు కలిపి ఏబీవీపీని ఓడించాలని అనేక కుట్రలకి ఈ విజయం చెంపపెట్టు లాంటిది. ఈ దేశంలోని యువతకి ఈ ఎన్నికల ద్వారా జాతీయవాదమే దేశానికి భద్రత అని మరొక్కసారి నిరూపించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు.వామపక్ష విద్యార్థి సంఘాలకు అడ్డాగా చెప్పుకునే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భారీ మెజారిటీ మధ్యలో ఏబీవీపీ ప్యానెల్ విజయం సాధించడం చూస్తుంటే వామపక్ష విద్యార్థి సంఘాలకు, వామపక్ష భావజాలానికి ఈ దేశంలో నూకలు చెల్లాయనే విషయం ఈ విద్యార్థి సంఘ ఎన్నికల ద్వారా తేటతెల్లమవుతుంది. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ కి నోట కంటే తక్కువ ఓట్లు రావడం చూస్తుంటే కాంగ్రెస్ సిద్ధాంతానికి, వారు చేస్తున్న విషప్రచారానికి విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో కాంగ్రెస్ రాజకీయాలను తిప్పికొట్టినట్లు ఉంది. క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ విషయంలో ఏబీవీపీ ముందుండి పోరాడిన తీరును మరియు నిరంతరం విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తించి విద్యార్థులు ఏబీవీపీకి పట్టం కట్టారు అని పేర్కొన్నారు మీకు ఏ అవసరం ఉన్నా మేము అండగా ఉంటామని భరోసానిచ్చాడు.ఎప్పుడైనా తనవద్దకు రావొచ్చని, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.అనంతరం ఏబీవీపీ నాయకులకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా అర్బన్ వైస్ ప్రెసిడెంట్ మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సేవ పక్షం కన్వీనర్ శ్రీ గంగల రాధాకృష్ణ యాదవ్ , రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకురాలు శ్రీమతి వరలక్ష్మి ధీరజ్ సీనియర్ నాయకులు శ్రీరాములు, తిరుపతి,ప్రసాద్, రంగస్వామి, రమేష్, నిఖిల్ యాదవ్,డివిజన్ నాయకులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో అంతా బూటకమే!

- తెలంగాణ బతుకమ్మ ఏర్పాట్లలో ప్రభుత్వం వైఫల్యం
- ప్రభుత్వం పై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి
- ఉపఎన్నికల కోసమే మైనార్టీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరాం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):



తీరొక్క పూలతో తెలంగాణ బతుకమ్మ చరిత్ర సృష్టిస్తే తీరొక్క సమస్యలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో బూటకమని, ఒక్కటి అమలు కాలేదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరాం విమర్శించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు మోహిజ్, ప్రేమ్, నగేష్, రజనీకాంత్ షాహిద్ లతో కలిసి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బతుకమ్మ ,దసరా ఏర్పాట్లలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బతుకమ్మ బాధ పడుతుందని, రేవంత్ రెడ్డి మూడు రంగుల జెండా పట్టి మూడు విధానాల అమలు.. వైద్య, విద్య, వ్యవసాయ రంగాలు నిర్వీర్యం చేశారన్నారు. మహిళలకు మొండి చెయ్యి, రైతులకు అన్ని అంశాల్లో నిరాశే ఎదురైందని, కాంగ్రెస్ డిక్లరేషన్ పేరిట ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ఉద్యోగులు , ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహలో ఉన్నారని, ఆటో కార్మికుల వ్యధ వర్ణనాతీతం అన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సమస్యలపై ప్రశ్నిస్తే ప్రభుత్వం కదిలే పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ సరెండర్ అయ్యాడని చెప్పారు. హైడ్రా, లగరచర్ల కాంగ్రెస్ పార్టీకి మచ్చగా మారిందని, ఇంతవరకు విద్యార్థులకు ఫీజు రియంబేర్స్ మెంట్ ఇవ్వనందుకు కళాశాలలు మూసే పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారని, చివరికి జర్నలిస్టులకు అన్యాయం జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి గులాం తప్ప చేసింది ఏమి లేదని, జాబ్ లెస్ క్యాలెండర్ అయిందన్నారు. బతుకమ్మ పండుగ చీరెలు లేవు... స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా మ్యానిఫెస్టోలో హామీలు అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రం లో నిలదిస్తామని హెచ్చరించారు. మైనార్టీలకు కేసీఆర్ పెద్ద పీట వేశారని... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసమే ప్రభుత్వం రెండు మైనార్టీల కోసం సంక్షేమ పథకాలు పెట్టిందన్నారు. రాజీవ్ యువశక్తి హామీ దిక్కే లేదు.. మైనార్టీలకు చేసింది ఏమి లేదు.. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ప్రభుత్వ అధికారుల చుట్టు లబ్ధిదారుల ప్రదక్షిణలు తప్పడం లేదన్నారు.

# ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు

- అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత భోధన
- జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన.
- డీఐఈఓ రవీందర్ రెడ్డి

దుబ్బాక, సెప్టెంబర్26(తెలంగాణ పత్రిక):

ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు బలోపేతం చేస్తున్నామని సిద్దిపేట డీఐఈవో రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఐఈవో రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, మౌలిక వసతుల కల్పనతో పాటు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యాబుద్ధులు నేర్పిస్తోందని అన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలలోనే చదువులు కొనసాగించేలా చూడాలని అన్నారు. చదువులకు ఎలాంటి ఆటంకాలు ఉండొద్దని, రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలకు నిధులు మంజూరు చేసి వాటితో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. అలాగే తమ పిల్లలు కాలేజీకి వెళ్తున్నారా..? లేదా..? వారి చదువు ఎలా ఉందనే విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులను తరచూ అడిగితెలుసుకోవాలన్నారు. విద్యార్థి పై తల్లిదండ్రులు, అధ్యాపకులు శ్రద్ధ పెట్టకపోతే వారు చెడు మార్గంలో పయనించి, మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు బానిస అయ్యే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ దశ కౌమార దశ అని దీంతో పిల్లలు చెడు వైపు తొందరగా ఆకర్షితులవుతారన్నారు. అందుకే రాష్ట్ర విద్యాశాఖధికారి ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం దుబ్బాక ప్రభుత్వ కళాశాలలో ఒకేషనల్ గ్రూప్ లో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ గ్రూపు చదివి, విద్యుత్ శాఖ లైన్మెన్ గా




ఉద్యోగం సాధించిన బానోతు రవి నాయక్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్ గ్రూపు విద్యను అభ్యసించి దుబ్బాకలో మీ-సేవ కేంద్రం నడిపిస్తూ తన స్వశక్తితో బతుకుతున్న ప్రశాంత్ ను డిఐఈఓ రవీందర్ రెడ్డి శాలువా కప్పి, సన్మానించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు విజయేందర్ రెడ్డి, ఇంగు శివకుమార్, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు, వీరయ్య, స్వర్ణ కుమారి, సంతోష, శైలజ, స్వప్న, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్ డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన. ఎస్సై మల్లేష్

కోదాడ : సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల కోదాడ డిఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం లోని కిట్స్ కళాశాలలో షీ టీమ్ ఎస్సై మల్లేష్ సైబర్ నేరాలపైన, షి టీమ్ ల పైన విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోదాడ సబ్ డివిజన్ షీ టీమ్ ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలియజేశారు. అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మహిళలుమెలుకువలు నేర్చుకోవాలన్నారు.ఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు.టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు.వ్యక్తిగత సమాచారం,



బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన



సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం నందు కిట్స్ ప్రిన్సిపాల్ గాంధీ, కోదాడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి మరియు నాగేంద్ర బాబు, కిట్స్ కళాశాలఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ



నేరేడుచర్ల: సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కు గతంలో అప్లై చేసుకుని,ఆయా వృత్తులకు శిక్షణ తీసుకున్న వారికి టూల్ కిట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలను విశ్వకర్మ యోజన కోసం కేటాయించడం జరిగిందని, సుమారు 30 లక్షల మంది మొదటి విడతల్లో లబ్ధి పొందారని, ప్రతి లబ్ధిదారునికి శిక్షణ సమయంలో రోజుకు 500 రూపాయల స్టైఫండ్ ఇవ్వడంతో పాటు, ఐదు శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం మరియు 15 వేల రూపాయల ఆయా వృత్తికి సంబంధించిన పనిముట్లని ఇవ్వడం జరిగిందని మాట్లాడడం జరిగింది. టూల్ కిట్లను అందుకున్న వారిలో వెన్నం సురేష్ నాయుడు, మందుగుల శ్రవణ్ కుమార్, సూరోజు సైదాచారి ఉండగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు గంధం శావయ్య, నాయకులు తాళ్ళ నరేందర్ రెడ్డి, పగిడి శ్రీనివాస్, దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో దెబ్బతిన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన కూచడి శ్రీహరి రావు

మామడ మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 26( తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా మామడ మండలం లోని గత నాలుగు రోజుల క్రితం కొరిటికల్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం పై పిడుగు పడిన విషయాన్ని తెలుసుకున్న నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు శ్రీ కూచడి శ్రీహరి రావు గారు శుక్రవారం అ ఆలయానికి రావడం జరిగింది ఆలయానికి జరిగిన నష్టాన్ని తెలుసుకొని పిడుగుపాటుకు ధ్వంసమైన ఆలయ కి మరమ్మతులకు కావలసిన నిధులను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వ నుంచి మంజూరు



చేయిస్తానని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు శ్రీ హరి రావు గారు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి మామడ మండల



అధ్యక్షులు భుజంగం శ్రీనివాస్ మామడ మండల ప్రధాన కార్యదర్శి నల్లా లింగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబోయిన. గాంధీ కుటుంబానికి అండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 26కూసుమంచి

మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చంద్రబోయిన. గాంధీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ తెలువగా శుక్రవారం వారి స్వగృహం పాలేరు నందు వెళ్లి అర క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు యడవెల్లి. రామి రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ. కిరణ్,కూసుమంచి మండల నాయకులు దోమల వెంకన్న, తైదాల. వీరాస్వామి, పులగరి. వీరబాబు, ఉపేందర్ రెడ్డి,షేక్. మీరా, బాలాజీ నాయక్,లచ్చయ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలి

**-బస్సు సౌకర్యం లేక సుమారు 30 గ్రామల ఆదివాసి ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు.**

**-ఆదివాసి గ్రామాలకు తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్.**

ములకలపల్లి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ములకలపల్లి: భద్రాచలం నుంచి తిమ్మంపేట మీదుగా ములకలపల్లి వరకు తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. భద్రాచలం నుంచి తిమ్మంపేట మీదుగా ములకలపల్లి వరకు దాదాపు సుమారు 30 గ్రామాల ఆదివాసి ప్రజలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం



లేక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ ప్రాంత ప్రజలు అత్యవసర ప్రయాణలకు, విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్ళుటకు ప్రయివేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తుందని రహదారి సక్రమంగా ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సు సర్వీసులు లేకపోవడం విడ్డూరమని ఆరోపించారు. గత 25 సంవత్సరాల క్రితం భద్రాచలం నుంచి తిమ్మంపేట మీదుగా ములకలపల్లి వరకు బస్సు సౌకర్యం ఉండేదని రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో బస్సు సర్వీసులు బంద్



అయ్యాయని మళ్ళీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, గౌరీ నాగేశ్వరరావు,పాయం అమల, వూకంటి రవికుమార్, గౌరీ లక్ష్మీ,రావుల పుల్లాయ్య,కాకర్ల సుధాకర్, పుప్పాల హరినాద్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ

**-జిల్లా రెవెన్యూ అధికారి సంగీత**

ఆదిభట్ల మున్సిపాలిటీ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు.శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వీరనారి చాకలి



ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం,రాయపర్తి మండలం,వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు.వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని,నిజాం పాలన సమయంలో విస్నూర్ దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా హక్కులకై పోరాటం చేసిందని,దోపిడి,పిడనలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు అని తెలిపారు.ఐలమ్మ ధైర్యం,తెగువ చూపుతూ రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని అన్నారు.భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ భూమినాది,పండించిన పంటనాది,తీసుకెళ్లడానికి దొరెవ్వడు,నా ప్రాణం పోయాకే ఈ పంట,భూమి మీరు దక్కించుకోగలరు,అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.సునీల్,బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలతో బతకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల లో శుక్రవారం ఏర్పాటు చేసిన బతకమ్మ వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విద్యార్థినిలతో కలిసి బతకమ్మ పండుగ గురించి, బతకమ్మ పూజా విధానం గురించి, ఎలాంటి పూలు, ఆకులతో బతకమ్మ లను చేస్తారు అని మరియు విద్యార్థి నిల చదువు గురించి చెబుతూ, తెలుసుకుంటూ అందరితో కలిసి బతకమ్మ ను పేరుస్తూ, బతకమ్మ ను చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్ మరియు విద్యార్థిని లతో కలిసి బతకమ్మ ఆట పాట లాడారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు మరియు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు, మహిళలకు ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్, కళాశాల డెవలప్మెంట్ చైర్మన్ మొగిలి జానకి, విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ‘ చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం ‘

సదాశివనగర్, సెప్టెంబర్26(తెలంగాణ పత్రిక):

తెలంగాణ పోరాట స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ అని సదాశివనగర్ మండల రజక సంఘ ప్రతినిధులు కొనియాడారు.ఆమె పోరాట స్ఫూర్తితోనే తొలిదశ ఉద్యమం జరిగిందని పేర్కొన్నారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాచరిక వ్యవస్థ చేసిన అరాచకంపై పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.బానిసత్వానికి



తలొగ్గకుండా తాము సాగుచేసిన భూమిపై హక్కు సాధించాలనే సంకల్పంతో నాడు పేదలు,రైతులు,కూలీలు సంఘటితమయ్యారని తెలిపారు.ఈ పోరాటంలో ఐలమ్మ ముందు నడిచి,విజయం సాధించి అటువంటి ఐలమ్మ జయంతిని జరుపుకోవడం తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని తిరిగి ప్రజల్లో నాటడమే ఆ స్ఫూర్తి నేడు కూడా సామాజిక న్యాయం కోసం, భూహక్కుల కోసం,సమాన హక్కుల కోసం పోరాడే వారికి ప్రేరణనిస్తుందని అన్నారు.రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్రను గుర్తించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని,అణగారిన వర్గాల పోరాట గాథలను గౌరవించడం అవుతుందని తెలిపారు.

# కళాశాలలో ఆత్మీయ సమావేశం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు**



సత్తుపల్లి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సత్తుపల్లి పట్టణ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో శుక్రవారం ఏర్పాటు చేసిన కళాశాల స్టూడెంట్స్ తల్లి తండ్రుల, అధ్యాపకుల ఆత్మీయ సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత,టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం – విద్యా పదం వైపు తొలి అడుగు కోసం ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనలతో ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర%శీ%లో సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ కాలేజీల అభివృద్ధి కొరకు, విద్యా విధానాలు గురించి స్టూడెంట్స్ కు మరియు వారి తల్లి తండ్రులకు వివరించారు. ఈ ఆత్మీయ సమావేశం కార్యక్రమం లో నేరుగా విద్యార్థిని, వారి తల్లి తండ్రులు ద్వారా స్వయంగా వారి స్పందన తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అందించిన విద్యా, పాఠశాల, కళాశాల అభివృద్ధి పై తల్లి తండ్రులు నుండి గొప్ప అనూహ్య మైన స్పందన పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్, కళాశాల డెవలప్మెంట్ చైర్మన్ మొగిలి జానకి, విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు




సత్తుపల్లి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణంలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ జయంతి వేడుకల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, స్టాఫ్, పేరెంట్స్ విద్యార్థినిలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్, కళాశాల డెవలప్మెంట్ చైర్మన్ మొగిలి జానకి, విద్యార్థినిలు, వారి తల్లి తండ్రులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్లో ధాన్యాన్ని పరిశీలించిన వివిధ కుల సంఘాల నాయకులు

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారి ఆధ్వర్యంలో నర్సంపేట మార్కెట్ లోని రైతులు ఆరబోసిన మొక్కలు తడిసిన ధాన్యాన్ని వివిధ కుల సంఘాల నాయకులతో పరిశీలన చేసిన అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ముందు నాయకులు డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి తడిచిన మొక్క జొన్నలు మద్దతు రేటు కు కొనుగోలు చేయాలని అన్నారు.గత కొన్ని రోజుల నుండి నర్సంపేట మార్కెట్ యార్డులో మొక్కలు పండించిన రైతులు వానకు తడుచుకుంటూ ఇక్కడే పడిగాపులు కాస్తున్నారు మరి ఈ మొక్కలను ఎలాంటి ఆకాంక్ష లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల నాదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో తుడుము దెబ్బ నిర్మాణ కమిటీ నాయకులు డిబిఆర్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి కల్తీ వీరస్వామి బీసీ వెల్ఫేర్ రాష్ట్ర సెక్రెటరీ డిబిఆర్పి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎలిగేటి భాస్కర్ డిబిఆర్పి నాయకులు కోడెపాకమొగిలి బీసీ నాయకులు కొలిపాక వెంకన్న మేక అశోకు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

**-సామాజిక న్యాయం కోసం పేదల హక్కుల కోసం చేసిన ఆమె పోరాటం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం**

**-మెదక్ జిల్లా ఎస్పీ డివి శీనివాసరావు**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,26(తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు తెలంగాణ సాయుధ పోరాటంలో పేదల హక్కుల కోసం నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ – చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం చేసిన ఆమె పోరాటం ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన త్యాగాలు మనందరికీ ఆదర్శం. వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు నరేష్, మహిపాల్, భవానీ కుమార్, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, సెప్టెంబర్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని బహుజన సమాజానికి ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, శ్రీకాంత్, స్వామి, పవన్, అశ్వక్, నరేష్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి నాగరాజు, బీసీ సంఘం నాయకులు శివరాములు, శంకర్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు దారిలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంది

**- కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలేపాక భాస్కర్**

దేవరుప్పుల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):



విద్యార్థులు చెడు దారిలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపై ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కొలెపాక భాస్కర్ అన్నారు. శుక్రవారం తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశంశ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లల యొక్క భవిష్యత్తు అధ్యాపకుల ఒక్కరి చేతిలో కాకుండా తల్లిదండ్రుల పై కూడా ఆధారపడి ఉందన్నారు. విద్యార్థి యొక్క ఉన్నతికి సమిష్టిగా కృషి చేసినట్లయితే విద్యార్థులు విజయాన్ని చేరగలుగుతారన్నారు. కళాశాలలో జనరల్, ఒకేషనల్ గ్రూపులకు సంబంధించి నైపుణ్యం గల అధ్యాపకులతో, అన్ని వసతులతో కూడిన ప్రయోగశాలలు , విశాలమైన తరగతి గదులలో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. అదేవిధంగా మానసిక,శారీరక సామర్థ్యాలను పెంచుటకు క్రీడలు, హెల్ప్ ప్రోగ్రామ్ ద్వారా సాంస్కృతి కార్యక్రమాలను ప్రతి శనివారం నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులో వెనుకబడానికి కళాశాలకు ప్రతిరోజు రాకపోవడం, పాఠ్యాంశాలను శ్రద్ధగా వినకపోవడం, చెడు అలవాట్లు, చెడు స్నేహితుల వలన విద్యార్థులు చెడుదారిలో ప్రయాణించడానికి ఆస్కారం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రతిరోజు కళాశాలకు హాజరు కావడంలో శ్రద్ద వహించాలన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ మాపిల్లల యొక్క భవిష్యత్తు మీ అధ్యాపకుల చేతుల్లో ఉందని తాము కూడా పిల్లలపై శ్రద్ధ వహించి కళాశాలకు ప్రతిరోజు హాజరయ్యేటట్లు చూస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాధిక, చైతన్య, హరిత, రహీమున్నీసా, సలేహా భాను, సైదులు, నరేష్, అనురాధ, రవీందర్, భవాని, ఉదయ్, మహేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న గాంధీ, రాగం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26,





శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయం మరియు చందానగర్ లోని పలు అమ్మవారి మండపాలను దసరా నవరాత్రుల పర్వదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెఖపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరికీ సుఖశాంతులను ఆయురారోగ్యాలను అందించాలని వేడుకున్నట్లుగా తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్ధీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము, తుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, పవన్ గుప్త, పాండు, ఎస్ ఎల్ వి డి సి రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎన్ ఎస్ వాలంటీర్ల సేవలు అమోఘం

**`NSS ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కోఆర్డినేటర్ చైతన్య కిషోర్**

( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల పరిధిలోని వెదుళ్ళ చెరువు గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక బృందం ఏడు రోజుల శీతాకాల ఎన్ ఎన్ ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించడం వారి సేవలు గ్రామానికి ఎంతో ఉపయోగపడ్డాయని ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కోఆర్డినేటర్ చైతన్య కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు చివర రోజు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు బృందం ముగింపు కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించబడినది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కోఆర్డినేటర్ చైతన్య కిషోర్ తనతో వాలంటీర్లను కూడా ఆటపాటలతో ఉత్సాహపరిచారు అతిథులు వాలంటీర్లు ఈ వారం గ్రామంలో చేసిన సేవలను అభినందించారు. గ్రామస్తులు కూడా ఈ విషయంలో వాలంటీర్లకు తమ సహకారాన్ని వాలంటీర్ల కృషిని వివరించారు .ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా అతిథులు డిపిఓ ఎన్. శ్రీనివాసరావు గ్రామ పెద్దలు కమతం బాబు, నేరేడు సత్యం, కాంపాటి శ్రీను తదితరులు కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు